





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 270 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శుక్రవారం 6 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :270 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA FRI 6 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


## వాళ్లు చిన్న పిల్లకాయలా... మరి నువ్వు కూడా చిన్నపిల్లాడివేనా జగన్ రెడ్డీ?



- జగన్‌పై ఆనం వెంకటరమణారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజం
- గంజాయి, రేప్ కేసుల నిందితులను చిన్నపిల్లలనడంపై మండిపాటు
- చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదన్న ఆనం
- 31 కేసుల్లో వాయిదాలు తీసుకుంటున్నారని జగన్‌పై ఆరోపణ
- లీగల్ ఫీజుల కోసమే రూ.6,904 కోట్లు ఖర్చు చేశారని విమర్శ
- కేసులు తేల్చుకున్నాకే టీడీపీ గురించి మాట్లాడాలని హితవు

**హైదరాబాద్ పెన్ పవర్:**మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ

వివరాలు 2లో..

## గత సీఎం హెలికాప్టర్ లో వెళుతుంటే కింద ఉన్న చెట్లు ఎగిరిపోయేవి

- నిన్న ప్రపంచ పర్యావరణ దినోత్సవం
- అనంతవరంలో మొక్కలు నాటిన సీఎం చంద్రబాబు
- గత ప్రభుత్వంలో పర్యావరణ పరిరక్షణ నిర్లక్ష్యానికి గురైందని ఆరోపణ



**హైదరాబాద్ పెన్ పవర్:**గత వైసీపీ ప్రభుత్వం చెట్లను నరికివేయడమే పనిగా పెట్టుకుందని, వారికి చెట్ల వల్ల కలిగే ప్రయోజనాలపై కనీస అవగాహన లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. చెట్లను పెంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటిని నరికివేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. రాష్ట్రంలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఇవాళ రాజధాని ప్రాంతంలోని అనంతవరంలో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, గత ప్రభుత్వ హయాంలో పర్యావరణ పరిరక్షణను పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. గత ముఖ్యమంత్రి హెలికాప్టర్‌లో ప్రయాణిస్తుంటే కింద ఉన్న చెట్లు ఎగిరిపోయేవని సెటైర్ వేశారు. కానీ ఇప్పుడు తాను, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటిస్తున్నప్పుడు ఒక్క చెట్టు కూడా నరకడం లేదని ప్రజలు గమనించాలని కోరారు.

కొన్ని దేశాల్లో చెట్లను నరికితే శాశ్వతంగా జైల్లో పెడతారని, చెట్టు నరకాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరి అని చంద్రబాబు గుర్తుచేశారు. చెట్టు నరికితే మనిషిని చంపినంత నేరంగా పరిగణించి చర్యలు తీసుకునే పరిస్థితులు ఉన్నాయని అన్నారు. "చెట్లు పెంచడం మనందరి బాధ్యత. చెట్లు నరకడం అత్యంత దుర్మార్గమైన చర్య" అని ఆయన పేర్కొన్నారు. అందరం ఆక్సిజన్ తీసుకుంటున్నాం కదా... మరి మొక్కలు నాటే బాధ్యత లేదా?రానున్న నాలుగైదు సంవత్సరాల్లో రాష్ట్రంలో కనీసం 37 శాతం పచ్చదనం ఉండేలా చూడాలన్నది తమ లక్ష్యమని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందుకోసం ఉద్యానవన పంటల (హార్టికల్చర్) అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని, ఈ విషయంలో పవన్ కల్యాణ్ కూడా స్పష్టమైన సూచనలు చేశారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ జీవితంలో కనీసం పది మొక్కలు నాటి పెంచాలని పిలుపునిచ్చారు. "అందరం ఆక్సిజన్ తీసుకుంటున్నాం కదా? మరి మొక్కలు నాటే బాధ్యత మనపై లేదా?" అని ప్రజలను ప్రశ్నించారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో విస్తృత అవగాహన రావాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు.ప్రపంచం ఎదుర్కొంటున్న పెను సవాళ్లలో గ్లోబల్ వార్మింగ్ ఒకటని, దీనివల్ల ఉష్ణోగ్రతలు పెరిగి వర్షాలు తగ్గిపోతున్నాయని, భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేశారు. దీని ప్రభావంతో సాగు ప్రమాదంలో పడుతోందని, తాగునీటికి ఇబ్బందులు తలెత్తి ఫ్లోరైడ్

సమస్యలు పెరిగి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన చెందారు. చిన్నప్పుడు చదువుకున్న కథను గుర్తుచేస్తూ, "ఒక వృద్ధుడు తన తర్వాతి తరాల కోసం చెట్టు నాటినట్లు, మనం కూడా భవిష్యత్ తరాల కోసం చెట్లు నాటాలి. స్వార్థంతో బతకడం కాదు, విజ్ఞతతో ప్రవర్తించాలి," అని హితవు పలికారు. పద్మశ్రీ వనజీవి రామయ్య వంటి వ్యక్తులు మనకు ఆదర్శమని, వారి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు.



## సచివాలయంలో సొమ్మసిల్లి పడిపోయిన మంత్రి కొండా సురేఖ

- తెలంగాణ సచివాలయంలో మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత
- ఉదయం నుంచి ఆహారం తీసుకోకపోవడంతో కళ్లు తిరిగి పడిపోయిన మంత్రి
- వెంటనే ఆహారం అందించడంతో కోలుకున్న కొండా సురేఖ
- మంత్రిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గురువారం నాడు అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. కేబినెట్ సమావేశానికి హాజరయ్యేందుకు వచ్చిన ఆమె, సమావేశం ప్రారంభానికి ముందే కళ్లు తిరిగి పడిపోయారు. ఈ ఘటనతో సచివాలయ సిబ్బంది, అధికారులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.

వివరాల్లోకి వెళితే, మంత్రి కొండా సురేఖ ఉదయం నుంచి ఎలాంటి ఆహారం తీసుకోలేదని తెలిసింది. ఈ కారణంగానే ఆమె అస్వస్థతకు లోనై, సచివాలయంలోని తన ఛాంబర్ వద్దకు వెళుతుండగా సొమ్మసిల్లి పడిపోయినట్లు సమాచారం. మంత్రికి షుగర్ లెవెల్స్ పెరిగాయని తెలిసింది. వెంటనే అప్రమత్తమైన మంత్రి వ్యక్తిగత సిబ్బంది ఆమెకు ప్రథమ చికిత్స అందించి, ఆహారం అందజేశారు. కాసేపటికి కొండా సురేఖ తేరుకున్నారు.

ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర కేబినెట్ సమావేశం జరగాల్సి ఉంది. ఈ సమావేశంలో పాల్గొనేందుకు మంత్రులందరూ సచివాలయానికి చేరుకున్నారు. మంత్రి కొండా సురేఖ అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు వెంటనే ఆమె వద్దకు వెళ్లి పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.

## బెంగళూరు తొక్కిసలాట ఘటన.. మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్న డిప్యూటీ సీఎం డీకే శివకుమార్



- బెంగళూరులో ఆర్సీబీ ఐపీఎల్ గెలుపు సంబరాల్లో ఘోర విషాదం
- ఘటనలో 11 మంది మృతి
- మీడియా ముందు కన్నీటి పర్యంతమైన డిప్యూటీ సీఎం డీకే శివకుమార్
- మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటన
- దుర్ఘటనపై 15 రోజుల్లో నివేదిక ఇవ్వాలని విచారణకు ఆదేశం
- డీకే శివకుమార్ నిర్లక్ష్యమే కారణమంటూ ప్రతిపక్షాల విమర్శలు

వివరాలు 2లో..

## ఆసుపత్రిలో చేరిన మాగంటి గోపీనాథ్.. ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం!




- బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తీవ్ర అస్వస్థత, ఆసుపత్రిలో చికిత్స
- గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి హుటాహుటిన తరలింపు
- గుండె సంబంధిత సమస్యగా గుర్తించి చికిత్స అందిస్తున్న వైద్యులు
- ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపిన హరీశ్ రావు

**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే ఆయనను గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు చికిత్స అందిస్తున్నారు. మాగంటి గోపీనాథ్ గుండె సంబంధిత సమస్యతో బాధపడుతున్నట్లు సమాచారం. ఏఐజీ ఆసుపత్రి వైద్యులు ఆయనకు వైద్య

వివరాలు 2లో..

## బహుశా ఆయనకు ఉన్నంత అర్హత నాకు లేదేమో!



- నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం
- అమరావతిలోని అనంతవరంలో కార్యక్రమం
- సీఎం చంద్రబాబుతో పాటు హాజరైన పవన్ కల్యాణ్
- పర్యావరణ పరిరక్షణే ధ్యేయమని ఉద్ఘాటన
- వచ్చే ఏడాదిలోగా కోటి మొక్కలు నాటుతానని ప్రతిజ్ఞ

**హైదరాబాద్ పెన్ పవర్:**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు అమరావతి ప్రాంతంలోని అనంతవరంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షణకు తన

వివరాలు 2లో..

## ఐరాసలో పాక్‌కు కీలక పదవులు... ఖర్గే సహా కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరం



- ఐరాసలో పాక్‌కు ఉగ్రవాద నిరోధక పదవులపై కాంగ్రెస్ ఫైర్
- ఇది దురదృష్టకరం, ఆమోదయోగ్యం కాదన్న ఖర్గే
- పాక్‌ను మళ్లీ ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) గ్రే లిస్ట్‌లో చేర్చాలని డిమాండ్

**హైదరాబాద్ పెన్ పవర్:**ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు అండగా నిలవండని ప్రపంచానికి పిలుపు

పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందని, అలాంటి దేశానికి ఐక్యరాజ్యసమితి (ఐరాస) భద్రతా మండలి ఉగ్రవాద నిరోధక కమిటీలో కీలక బాధ్యతలు అప్పగించడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, పార్టీ నేత పవన్ ఖేడా ఈ పరిణామాలపై తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ చేస్తున్న ఉగ్రవాద పోరాటానికి ప్రపంచ దేశాలు మద్దతు ఇవ్వాలని వారు కోరారు.

మల్లికార్జున ఖర్గే గురువారం 'ఎక్స్' వేదికగా ఈ అంశంపై సుదీర్ఘమైన పోస్టు చేశారు. పాకిస్థాన్‌కు ఇటీవల లభించిన ఆర్థిక సహాయ ప్యాకేజీలు, రుణాలను ఆ దేశం తన సైన్యంపైనా, భారత్‌కు వ్యతిరేకంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడంపైనా ఖర్చు చేస్తుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని పోషించే పాకిస్థాన్‌ను, ఉగ్రవాద బాధితురాలైన భారత్‌తో పోల్చడం సరికాదని ఖర్గే అన్నారు.

వివరాలు 2లో..

## బెంగళూరు తొక్కిసలాట: కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- ఆర్సీబీ విజయోత్సవాల్లో 11 మంది మృతి, 30 మందికి పైగా గాయాలు
- బెంగళూరు తొక్కిసలాట ఘటనపై కర్ణాటక హైకోర్టు సుమోటో విచారణ
- రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన ఉన్నత న్యాయస్థానం
- తదుపరి విచారణను జూన్ 10వ తేదీకి వాయిదా



**హైదరాబాద్ పెన్ పవర్:**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ దుర్ఘటనకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు గురువారం నోటీసులు జారీ చేసింది. ఈ విషయాన్ని సుమోటోగా విచారణకు స్వీకరించిన న్యాయస్థానం, ప్రభుత్వ తీరుపై ఆరా తీసింది. అడ్వకేట్ జనరల్ సమర్పించిన స్టేటస్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకున్నామని హైకోర్టు ధర్మాసనం వెల్లడించింది. "మేము మా అభిప్రాయాలను అడ్వకేట్ జనరల్‌కు తెలియజేశాం. ఆయన దాఖలు చేసిన స్టేటస్ రిపోర్ట్‌ను రికార్డులోకి తీసుకున్నాం. ఈ సుమోటో కేసును రిట్ పిటిషన్‌గా నమోదు చేయాలని రిజిస్ట్రీని ఆదేశిస్తున్నాం" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ కేసు తదుపరి విచారణను జూన్ 10వ తేదీ మంగళవారానికి వాయిదా వేసింది.

చిన్నస్వామి స్టేడియం వద్ద వేలాది మంది అభిమానులు గుమికూడటంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ దురదృష్టకర ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, 30 మందికి పైగా గాయపడ్డారు. ఘటన అనంతరం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మృతుల కుటుంబాలకు తక్షణమే రూ.10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. గాయపడిన వారికి ఉచితంగా వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, ఈ ఘటనపై మేజిస్టీరియల్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పవన్ ఇమేజ్ పెరిగిందా? తగ్గిందా? తూకం ఎటు వైపు ఉందంటే?

జనసేన అధినేతగా జనంలోకి వచ్చి అధికారాన్నిచేపట్టిన పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈరోజుకు గత ఏడాది ఎన్నికల ఫలితాలు వచ్చాయి. జనసేనకు హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటు వచ్చింది. ఇరవై ఒక్క అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ గెలిచారు. దాదాపు పదిహేడు శాతం ఓటు బ్యాంకును కూడా సొంతం చేసుకుంది. తర్వాత చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టారు. కీలకమైన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖతో పాటు తనకు అత్యంత ఇష్టమైన అటవీ శాఖను అడిగి మరీ తీసుకున్నారు. తనతో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు కేబినెట్ లో అవకాశం కల్పించారు.

**తనకు కేటాయించిన...**

తొలిసారి మంత్రి పదవి తీసుకోవడంతో కొన్ని రోజుల పాటు తనకు అప్పగించిన శాఖలపై పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి అధ్యయనం చేశారు. కేరళలో ఉన్న ఏపీకి చెందిన ఐఏఎస్ అధికారి కృష్ణతేజ్ ను తన టీంలోకి తెచ్చుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు. గ్రామాల్లో రహదారులు, మంచినీటి సమస్యలను ప్రధానంగా తొలగించేందుకు ఒకింత పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలు ఫలించాయని చెప్పాలి. పంచాయతీలకు నిధులు విడుదల చేయించడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులను నిర్మించి అటవీ పుత్రులకు అండగా తాను ఉన్నానన్న భరోసాను పవన్ కల్యాణ్ ఇవ్వగలిగారు. ఇక ఏనుగుల దాడి నుంచి పంటలను రక్షించేందుకు కర్ణాటక నుంచి కుకీ ఏనుగులను తెప్పించడంలో కీలకంగా వ్యవహరించారు.

**మౌనంగా ఉండటం...**

ఇక ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో పవన్ కల్యాణ్ కొన్ని నిర్ణయాల పట్ల మౌనంగా ఉండటం, ప్రభుత్వాన్ని ప్రశ్నించలేకపోవడం ఒకింత ఆయన ఇమేజ్ ను డ్యామేజీ చేస్తుందనే చెప్పాలి. పవన్ కల్యాణ్ గతంలో ఎన్నడూ అధికారంలో లేకపోవడం, తాను పవర్ లోకి వస్తే ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై ప్రశ్నించే వారు ఎక్కువయ్యారు. ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చినట్లు తనకు తాను ప్రకటించుకున్న పవన్ కల్యాణ్ ప్రశ్నల గురించి మానేశారు. ఆయన ప్రభుత్వ నిర్ణయాలకు తలూపటమే ఇప్పుడు విమర్శలకు తావిస్తుంది. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇస్తున్న ప్రాధాన్యత సమస్యల పరిష్కారానికి పాటుపడకపోవడంపై పవన్ మౌనాన్ని సోషల్ మీడియాలో చాలా మంది తప్పుపడుతున్నారు.

**ప్రభుత్వంలో ఉండి...**

నిజానికి ప్రభుత్వంలో ఉండి బహిరంగంగా విమర్శించడానికి అవకాశం లేదు. అంతర్గత సమావేశాల్లోనే తనకున్న అభ్యంతరాలను తెలియజేయాల్సి ఉంటుంది. చంద్రబాబు కేబినెట్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండి బహిరంగంగా విమర్శలు చేస్తే అది ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుంది. ఎవరైనా ఇలాగేనే చేస్తారు. కానీ పవన్ కల్యాణ్ అంతర్గత సమావేశాల్లోనూ తలూపి రావడం వల్లనే ఈ విమర్శలు ఎక్కువయ్యాయని అంటున్నారు. ఆయన గత ఎన్నికల సందర్భంగా మాట్లాడిన మాటలు, ఇచ్చిన హామీలను ట్రోల్ చేస్తూ వైసీపీ నేతలు పవన్ కల్యాణ్ వెంట పడుతున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ నిజాయితీగా ఉన్నప్పటికీ, తన శాఖల విషయంలో మంచి పురోగతి సాధించినప్పటికీ ప్రశ్నించడం మానేసి ప్రజల్లో చులకనయ్యారంటున్నారు.

# వాళ్లు చిన్న పిల్లకాయలా... మరి నువ్వు కూడా చిన్నపిల్లాడివేనా జగన్ రెడ్డీ?

- మొదటి పేజీ తరువాయి

ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, వైసీపీ అధినేత జగన్ పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గంజాయి, పోలీసులపై హత్యాయత్నం, మహిళలపై అత్యాచారాలు వంటి తీవ్రమైన నేరాలకు పాల్పడిన వారిని జగన్ 'చిన్న పిల్లకాయలు'గా అభివర్ణించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. "గంజాయి, హత్యాయత్నాలు, రేపులు చేసేవారు చిన్న పిల్లకాయలైతే, మరి నువ్వు కూడా చిన్నపిల్లవాడివేనా జగన్ రెడ్డీ?" అని ఆనం సూటిగా ప్రశ్నించారు.

చంద్రబాబు గురించి మాట్లాడేటప్పుడు సంయమనం పాటించాలని హితవు పలికిన ఆనం, "మా అధినేతను నడిరోడ్డుపై కొట్టాలన్న నిన్ను దేనితో కొట్టాలి? 31 కేసులు పెట్టుకుని, విచారణకు హాజరుకాకుండా వాయిదాలతో తప్పించుకు తిరుగుతున్న నిన్ను చెప్పుతో కొట్టాలా?" అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. జగన్ ఓటమిపాలై సంవత్సరం గడిచినా ఆయన ప్రవర్తనలో మార్పు రాలేదని, ఎవరితో ఎవరిని పోల్చాలో కూడా తెలియడం లేదని ఎద్దేవా చేశారు. తన హయాంలోనే కొందరిపై కేసులు నమోదు చేసి, ఇప్పుడు వారిని పరామర్శించడానికి తెనాలి వెళ్లినప్పుడు ప్రజలు "సీఎం సీఎం" అనడానికి బదులు "ఛీఎమ్ ఛీఎమ్" అన్నారని, ఇది జగన్‌కు సిగ్గుచేటని అన్నారు.

వైసీపీ కార్యకర్తలకు జగన్ ఎలాంటి విలువలు నేర్పుతున్నారని ఆనం ప్రశ్నించారు. "రేపులు చేయండి, దొంగతనాలు చేయండి, పోలీసులపై హత్యాయత్నాలు చేయండి, మీరు జైలుకు వెళితే నేను వచ్చి పరామర్శిస్తా అని చెబుతున్నారా?" అని నిలదీశారు. సంఘ విద్రోహ చర్యలకు పాల్పడుతూ పోలీసులపై విమర్శలు చేయడం సరికాదన్నారు. అంబటి రాంబాబు పోలీసులను చూసి పళ్లు కొరకడంపై స్పందిస్తూ, "పళ్లు ఊడగొడతారు జాగ్రత్త" అని హెచ్చరించారు. చంద్రబాబును రోడ్డుపై కొట్టాలన్న వ్యాఖ్యలకు జగన్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

జగన్‌పై కేసులు నమోదై 5000 రోజులు గడిచిందని, దమ్ముంటే కోర్టుకు వెళ్లి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకున్న తర్వాతే చంద్రబాబు గురించి మాట్లాడాలని ఆనం సవాల్ విసిరారు. 3,452 సార్లు కోర్టు వాయిదాలు తీసుకోవడం ప్రపంచ రికార్డని, లీగల్ ఫీజుల కోసమే జగన్ రూ.6,904 కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. "రోజుకు కోటి 39 లక్షలు ఖర్చుపెట్టి జైలుకు పోకుండా బయట ఉంటున్నావు. నీ కేసులు తేల్చుకునే దమ్ము లేదు కానీ, మా నాయకుల గురించి మాట్లాడతావా?" అని ప్రశ్నించారు. ఆరు నెలల్లో తన కేసుల విచారణ పూర్తి చేయమని కోర్టును అడిగే ధైర్యం జగన్‌కు ఉందా అని నిలదీశారు.

# ఏపీ పోలీసుల ఏఐ హ్యాకథాన్... డీటెయిల్స్ ఇవిగో!

**గుంటూరులో ఈ నెల 27 నుండి 29 వరకు ఏఐ హ్యాకథాన్**

**27న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం**

**ఏఐ హ్యాకథాన్‌లో యువ ఇంజినీర్లకు భాగస్వామ్యం**

**పోలీసింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అంశాలను వివరించిన గుంటూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు**

**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రజలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ సన్నద్ధమవుతోంది. ఈ క్రమంలో కృత్రిమ మేధస్సు సాంకేతికతతో పోలీసింగ్‌లో నాణ్యతను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ నెల 27 నుండి 29 వరకు గుంటూరులో ఏఐ హ్యాకథాన్ నిర్వహించనుంది.

ఈ కార్యక్రమాన్ని 27వ తేదీన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గుంటూరులోని ఆర్.వి.ఆర్ అండ్ జె.సి ఇంజనీరింగ్ కళాశాలలో ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లడంలో యువతరం తమదైన చొరవ చూపనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పోలీస్ శాఖ సమన్వయంతో నిర్వహించే ఏఐ హ్యాకథాన్‌లో యువ ఇంజినీర్లకు భాగస్వామ్యం కల్పించారు.

దీంతో యువ ఇంజినీర్లు ఇందుకు సంబంధించి వర్క్‌ను ప్రారంభించారు. కార్యక్రమ నిర్వహణలో వారి పాత్ర, కృత్రిమ మేధ ఉపయోగాలు, పోలీసింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి అంశాలపై గుంటూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు వివరించారు.

# చంద్రబాబు బూట్లు తుడుస్తానన్న కొడాలి నాని ఎక్కడ?..

- **గుడివాడ ప్రజలకు కొడాలి వెన్నుపోటు పొడిచారన్న ఎమ్మెల్యే**
- **మంత్రిగా అధికారాన్ని అడ్డుపెట్టుకుని అవినీతికి పాల్పడ్డారని విమర్శ**
- **ఇంకా నీచ రాజకీయాలు చేస్తున్నారని మండిపాటు**
- **వైసీపీ నేతలు రోడ్లపై డ్రామాలు ఆడుతున్నారని ఆగ్రహం**
- **గుడివాడ అభివృద్ధిని అడ్డుకుంటే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరిక**

**హైదరాబాద్ పెన్ పవర్:** గుడివాడలో తాను ఓడి, కుప్పంలో చంద్రబాబు విజయం సాధిస్తే రాజకీయాల నుంచి తప్పుకోవడమే కాకుండా.. చంద్రబాబు బూట్లు శుభ్రం చేస్తానని గతంలో సవాల్ విసిరిన మాజీ మంత్రి కొడాలి నాని ఏడాది కాలంగా ఎక్కడ దాక్కున్నారని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రశ్నించారు. నిన్న గుడివాడ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడాలి నాని గుడివాడ ప్రజలకు వెన్నుపోటు పొడిచారని, దానికి ఆయన సమాధానం చెప్పాలని నిలదీశారు. మంత్రిగా ఉన్న సమయంలో నాని అధికారాన్ని దుర్వినియోగం చేసి అవినీతి ద్వారా భారీగా సొమ్ము కూడబెట్టుకున్నారని ఎమ్మెల్యే రాము ఆరోపించారు. చేసిన తప్పులకు సిగ్గుపడి, పశ్చాత్తాపం చెందాల్సింది పోయి ఇంకా నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గుడివాడ నియోజకవర్గంలో వైసీపీ నాయకులు సాగించిన అరాచకాలు, దుర్మార్గాలకు గత సంవత్సరం ఇదే రోజున ప్రజలు తమ ఓటు ద్వారా సరైన తీర్పు ఇచ్చారని, దానికి సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి 'వెన్నుపోటు దినం' అంటూ రోడ్ల మీదకు రావడం దారుణమన్నారు.

గడిచిన 20 ఏళ్లుగా గుడివాడ శాసనసభ్యుడిగా కొడాలి నాని అవలంబించిన మోసపూరిత, వెన్నుపోటు రాజకీయాలకు ఆయన జవాబు చెప్పగలరా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వ వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి, అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకుని ఇప్పుడు రోడ్లెక్కి నాటకాలు ఆడితే ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. గుడివాడ నియోజకవర్గంలో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకోవాలని ప్రయత్నిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

కడపలో జరిగిన మహానాడుకు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి, గుడివాడలో తాను సాధించిన విజయానికి అభినందనలు తెలియజేశారని, ఇది తనకు దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.

# ఐరాసలో పాక్‌కు కీలక పదవులు... ఖర్గే సహా కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరం

- మొదటి పేజీ తరువాయి

ఐరాస భద్రతా మండలి ఉగ్రవాద నిరోధక కమిటీకి పాకిస్థాన్‌ను వైస్ ఛైర్మన్‌గా నియమించడం, అలాగే 2025 సంవత్సరానికి గాను తాలిబన్ ఆంక్షల కమిటీకి అధ్యక్ష బాధ్యతలు అప్పగించడాన్ని ఖర్గే తీవ్రంగా తప్పుపట్టారు. "ఇది పూర్తిగా దురదృష్టకరం, అవగాహన రాహిత్యంతో కూడుకున్నది, ఏమాత్రం ఆమోదయోగ్యం కానిది" అని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు ఆర్థిక సహాయం అందకుండా నిఘా పెట్టేందుకు పాకిస్థాన్‌ను మళ్లీ ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటీఎఫ్) గ్రే లిస్ట్‌లో చేర్చాలన్న భారత్ డిమాండ్‌లోని సహేతుకతను ప్రపంచ దేశాలు గుర్తించాలని ఖర్గే కోరారు. ఇది కేవలం భారత్ కోసమే కాదని, అంతర్జాతీయ సమాజం ప్రయోజనాల కోసం కూడా అవసరమని ఆయన స్పష్టం చేశారు. మోస్ట్ వాంటెడ్ ఏ

ఉగ్రవాది ఒసామా బిన్ లాడెన్ పాకిస్థాన్‌లోనే హతమయ్యాడన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

అంతకుముందు, ఇదే అంశంపై కాంగ్రెస్ నేత పవన్ ఖేడా కూడా స్పందించారు. ఉగ్రవాద నిరోధక కమిటీకి పాకిస్థాన్ నాయకత్వం వహించడాన్ని ఆయన తప్పుపట్టారు. "జూన్ 4వ తేదీన తాలిబన్ ఆంక్షల కమిటీకి పాకిస్థాన్ వైస్ ఛైర్మన్‌గా ఎన్నికైంది. ఇది మన విదేశాంగ విధానంలో ఒక విషాదగాథ. అసలు ప్రపంచ దేశాలు దీనికి ఎలా అనుమతించాయి?" అని ఆయన సామాజిక మాధ్యమంలో పోస్ట్ చేశారు.

# బహుశా ఆయనకు ఉన్నంత అర్హత నాకు లేదేమో!

- మొదటి పేజీ తరువాయి

వంతు కృషిగా వచ్చే ఏడాది ఇదే రోజు నాటికి రాష్ట్రంలో కనీసం కోటి మొక్కలు నాటడమే లక్ష్యంగా పెట్టుకున్నానని ఆయన ప్రకటించారు. అడవుల్లో కార్చిచ్చులను నివారించడం, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కార్యక్రమాలను చేపడతామని తెలిపారు.

ఈ సందర్భంగా పర్యావరణవేత్త కుమెర అంకారావు సేవలను పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "14 ఏళ్ల వయసులో ప్లాస్టిక్ వ్యర్థాలు తిని ఒక పక్షి చనిపోవడం చూసి చలించిపోయి, మూడు దశాబ్దాలుగా పర్యావరణ పరిరక్షణకు అంకితమైన కుమెర అంకారావు గారి నిబద్ధత ప్రశంసనీయం. ఆయనకున్నంత అర్హత బహుశా నాకు లేదేమో అనిపిస్తుంది" అంటూ పవన్ వినమ్రంగా వ్యాఖ్యానించారు. నల్లమల అడవుల పరిరక్షణ కోసం అంకారావు చేస్తున్న కృషి తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. అటువంటి వ్యక్తిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి, అధికారులకు పవన్ ధన్యవాదాలు తెలియజేశారు.

పర్యావరణ పరిరక్షణ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తనకు స్ఫూర్తి అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. "చెట్టు-నీరు" వంటి కార్యక్రమాల ద్వారా చంద్రబాబు పర్యావరణ పరిరక్షణకు ఎంతో కృషి చేశారని, ఆయన మార్గదర్శకత్వంలో పర్యావరణ మంత్రిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానని చెప్పారు. "ప్రస్తుతం అటవీ, పర్యావరణ శాఖల బాధ్యతలు నా వద్ద ఉన్నాయి. వచ్చే ఏడాది ఇదే సమయానికి కోటి మొక్కలు నాటడమే కాకుండా, అడవుల్లో కార్చిచ్చులను అరికట్టి, గొర్రెలు, మేకల కాపరులకు అవగాహన కల్పించి, అడవుల నరికివేతను తగ్గించి, అప్పుడు మరింత అనుభవంతో మీ ముందుకొచ్చి మాట్లాడతాను" అని పవన్ కల్యాణ్ అన్నారు.

చెట్లు మన జీవితంలో ఎంత కీలకమో వివరిస్తూ, "ఒకప్పుడు ఇళ్లకు దారి చెప్పాలంటే మర్రిచెట్టునో, గోరింటాకు చెట్టునో ఆనవాలుగా చెప్పేవాళ్ళం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. చెట్లు లేని జీవితాన్ని ఊహించుకోలేం. అవి కేవలం పక్షులకే కాదు, ప్రతి ఒక్కరికీ ఆధారం" అని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో 50 శాతం పచ్చదనం సాధించాలన్న ముఖ్యమంత్రి లక్ష్యాన్ని చేరుకోవడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. "ముఖ్యమంత్రి గారు మా అందరికీ రాష్ట్రంలో 33 శాతం కాకుండా, 50 శాతం అటవీ విస్తీర్ణం ఉండాలని లక్ష్యం నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్‌ను పర్యావరణ పరిరక్షణలో, అటవీ సంరక్షణలో, నగర వనాల్లో తలమానికంగా నిలపడానికి మనమందరం కృషి చేద్దాం" అని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చే సూచనలు, సలహాలు స్వీకరించి, వచ్చే ఏడాదికి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకుని ఆయన మెప్పు పొందేలా పనిచేస్తామని పవన్ కల్యాణ్ తన ప్రసంగాన్ని ముగించారు.

# బెంగళూరు తొక్కిసలాట ఘటన.. మీడియా ముందు కన్నీళ్లు పెట్టుకున్న డిప్యూటీ సీఎం డీకే శివకుమార్

**హైదరాబాద్ పెన్ పవర్:** బెంగళూరు నిన్న జరిగిన ఘోర దుర్ఘటన పెను విషాదాన్ని మిగిల్చింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) జట్టు తొలిసారిగా ఐపీఎల్ టైటిల్ గెలుచుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సంబరాల్లో తీవ్ర తొక్కిసలాట జరిగింది. ఈ దురదృష్టకర ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోగా, 47 మంది వరకు గాయపడ్డారు. ఈ సంఘటనపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన కన్నీటి పర్యంతమయ్యారు.

"ఆ చిన్నారుల గురించి నాకు చాలా ఆందోళనగా ఉంది. వాళ్లు 15 ఏళ్ల వయసు వాళ్లు. కనీసం 10 మంది చనిపోవడం నా కళ్లారా చూశాను. ఈ నష్టాన్ని ఏ కుటుంబం తట్టుకోలేదు" అంటూ డీకే శివకుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మీడియా ముందే కన్నీళ్లు పెట్టుకున్నారు. చిన్నస్వామి స్టేడియం వెలుపల జరిగిన ఈ ఘటనలో మృతి చెందిన వారిని చూసి తాను చలించిపోయానని ఆయన తెలిపారు.

పరిస్థితి ఎంత వేగంగా చేయిదాటిపోయిందో వివరిస్తూ, "కార్యక్రమాన్ని పది నిమిషాల్లో ముగించేయాలని పోలీస్ కమిషనర్ నాకు చెప్పారు. అందుకే కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేశాను. అప్పటికే ఒకరిద్దరు చనిపోయారని, వెంటనే ముగించమని ఆయన నాతో అన్నారు" అని శివకుమార్ వెల్లడించారు.

ప్రభుత్వం నుంచి సహాయం.. విచారణకు ఆదేశం

ఈ దుర్ఘటనపై కర్ణాటక ప్రభుత్వం తక్షణమే స్పందించింది. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున పరిహారాన్ని ప్రకటించింది. గాయపడిన వారికి ఉచితంగా మెరుగైన వైద్యం అందిస్తామని హామీ ఇచ్చింది. సీఎం సిద్ధరామయ్య ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

"ఇలాంటి విషాదం జరిగి ఉండాల్సింది కాదు. ఈ ఘటనపై ప్రభుత్వం తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తోంది" అని ఆయన అన్నారు. స్టేడియం సామర్థ్యం కేవలం 35వేలు కాగా, సంబరాల కోసం సుమారు 2 నుంచి 3 లక్షల మంది ప్రజలు గుమిగూడారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై 15 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించారు.

రాజకీయ దుమారం.. న్యాయపరమైన చర్యలు

ఈ దుర్ఘటన రాజకీయంగా కూడా తీవ్ర దుమారం రేపింది. కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి మాట్లాడుతూ... డీకే శివకుమార్ అపరిపక్వత, బాధ్యతారాహిత్య ప్రవర్తన వల్లే ఈ విషాదం జరిగిందని ఆరోపించారు. ఆయన తక్షణమే డిప్యూటీ సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు, సామాజిక కార్యకర్త స్నేహమయి కృష్ణ, సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మరియు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ, వారిపై ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 106 కింద పోలీసులకు ఫిర్యాదు చేశారు.

స్టేడియంలోని గేట్ నెం.7 వద్ద ఈ తొక్కిసలాట చోటుచేసుకుంది. ఆర్సీబీ తొలి ఐపీఎల్ టైటిల్ విజయాన్ని పురస్కరించుకుని నగరం మొత్తం జరుపుకోవాల్సిన వేడుక కాస్తా, సరైన ప్రణాళిక లేకపోవడం, అస్పష్టమైన సమాచారం, నియంత్రణ చర్యలు విఫలం కావడం వల్ల విషాదంగా మారిందని తెలుస్తోంది. ఈ ఘటనను కర్ణాటక హైకోర్టు సుమోటోగా స్వీకరించి, విచారణకు తేదీని ఖరారు చేసింది. ఈ దుర్ఘటనకు గల పూర్తి కారణాలు విచారణ అనంతరం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# ఆసుపత్రిలో చేరిన మాగంటి గోపీనాథ్.. ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం!

- మొదటి పేజీ తరువాయి

సేవలు అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వార్తలు వస్తున్నాయి. వైద్య బృందం ఆయన ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తోంది.

ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావుతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకున్నారు. వారు గోపీనాథ్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ, మాగంటి గోపీనాథ్‌కు ప్రస్తుతం ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# బెంగళూరు తొక్కిసలాట: కర్ణాటక ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

విచారణకు కూడా ఆదేశించారు. ఇంత భారీ సంఖ్యలో ప్రజలు వస్తారని ప్రభుత్వం ఊహించలేకపోయిందని ఆయన అన్నారు.

ఈ విషాద ఘటనపై రాజకీయంగా తీవ్ర దుమారం రేగింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందని ప్రతిపక్ష నేతలు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ దుర్ఘటన "హృదయ విదారకం" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. మరోవైపు, జేడీ(ఎస్), బీజేపీ నేతలు మాత్రం ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని ఆరోపిస్తూ, బాధ్యుల రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రస్తుతం ఉన్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవడంతో ప్రభుత్వ స్పందన ఎలా ఉంటుందో వేచి చూడాలి.



అమలాపురం కామాక్షి పీఠం పీఠాధిపతి

# కామేశ మహర్షి అస్తమయం


**పెన్ పవర్, అమలాపురం, జూన్ 5 :**
అమలాపురం కామాక్షి పీఠం పీఠాధిపతి కామేశ మహర్షి అస్తమయం. గురువారం తెల్లవారుజామున 3.30 గంటలకు స్వామీజీ కన్నుమూత.6 నెలలుగా స్వల్ప అనారోగ్యంతో ఉన్న కామేశ మహర్షి..కామాక్షి పీఠాధిపతి పూర్తి పేరు బెహరా ఎర్రం రాజు కామేశ మహర్షి వందలాదిమంది అనాధ పిల్లలకు తన ప్రేమ మందిరంలో ఆశ్రయం కల్పించి వారి ఆలనా పాలన చూసిన మహనీయుడు కామేశ మహర్షి. కామేశ మహర్షి మరణం పట్ల పలువురు తమ సంతాపాన్ని తెలిపారు.


# పెన్ పవర్
## ఉభయ గోదావరి
కాకినాడ | డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | తూ॥ గోదావరి | ప॥ గోదావరి | ఏలూరు


అపోలో హాస్పిటల్స్ కాకినాడలో

# అరుదైన శస్త్రచికిత్స





**కాకినాడ.పెన్ పవర్ జూన్ 5 :**
బిక్కవోలు గ్రామ నివాసులు జంప మంగాయమ్మ అనే మహిళ వయసు 54 సంవత్సరాలు ఆమె 25వ తారీఖున ఆదివారం నాడు చేపల కూరతో భోజనం చేస్తూ ఫోన్ మాట్లాడుతూ ఉండగా ఆ మహిళకు ఛాతీ ఉదర భాగంలో నొప్పి రావడంతో త్వరితగతిన కాకినాడ యందు వివిధ హాస్పిటల్స్ లో సంప్రదించగా మూడు రోజులపాటు ఎటువంటి ఉపశమనం లేకపోవడంతో ఆయా హాస్పిటల్ వారు అపోలో హాస్పిటల్ కి రిఫర్ చేయగా అపోలో హాస్పిటల్ ప్రముఖ మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ గూడె వంశీ చైతన్య పరిశీలించి సిటీ స్కాన్ చేయించగా అందులో సుమారు నాలుగు సెంటీమీటర్లు పొడవు ఉన్న ఒక చేప ముల్లు అన్నవాహిక నుండి చొర్చుకొని పోయి గుండె యొక్క పెద్ద రక్తనాళం అయిన అయోట బృహత్తమనికి గుచ్చుకొని ఉంది. అందువలన వ్యాస్క్యులర్ సర్జన్ ఎస్వీఆర్ కృష్ణ ని సంప్రదించగా ఆయన ఆ ముళ్ళు గుండె యొక్క పెద్ద రక్తనాళానికి గుచ్చుకొని ఉండడంతో అత్యంత ప్రమాదకర పరిస్థితిలో ఉన్నారని పేషెంట్ యొక్క పరిస్థితిని వారి కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ యొక్క ప్రాణాపాయ పరిస్థితిని డాక్టర్ వంశీ చైతన్య, డాక్టర్ ఎస్ వి ఆర్ కృష్ణ పరిశీలించి ఎలాగైనా పేషెంట్ ని కాపాడాలని ఒక ప్రణాళిక సిద్ధం చేసి శస్త్ర చికిత్సకు ఏర్పాటు చేశారు. మామూలుగా అయితే ఈ శస్త్ర చికిత్స చాతిని ఓపెన్ చేసి గుండెను ఓపెన్ చేసి సుమారు 10 నుంచి 12 గంటల పాటు కాంప్లికేటెడ్ విధానంతో చేయవలసింది, అత్యంత మెలకువలు ఉపయోగించి కేవలం మూడు గంటల్లో పూర్తి అయ్యేలాగా ప్రణాళిక సిద్ధం చేశారు. ఒక నూతన విధానంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా మన ఇండియాలోనే రెండోసారిగా నూతన విధానంతో ప్రణాళిక సిద్ధం చేసి ప్రముఖ గుండెమత్తు డాక్టర్ అయిన డాక్టర్ ప్రగాఢ నాగేశ్వరరావు (ఎండి, డిఎం) సమక్షంలో జనరల్ ఎనస్తీషియా ఇవ్వగా డాక్టర్ వంశీ చైతన్య సమక్షంలో చేప ముల్లు తియ్యగా ఏకకాలంలో డాక్టర్ ఎస్ వి ఆర్ కృష్ణ అయోటాకు పడిన రంధ్రాన్ని బెలూన్తో తాత్కాలికంగా మూసివేయడం జరిగింది. వెంటనే బ్లీడింగ్ ఆగి కంట్రోల్ అయిన తర్వాత అయోటాలో కవర్ స్టంట్ వేసి రంధ్రాన్ని మూయడం జరిగింది.ఈ ముగ్గురు డాక్టర్ల సమన్వయంతో ఈ యొక్క శస్త్ర చికిత్స అతి త్వరితంగా మూడు గంటల్లో పూర్తిచేసి గుండెకి అన్నవాహిక కి ఎటువంటి ఇబ్బంది లేకుండా పేషెంట్ నీ ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడారు.కేవలం నాలుగు రోజుల్లోనే పేషెంట్ రికవర్ అయ్యి డిస్చార్జ్ చేయడం కూడా జరిగింది.ఈ మొత్తం ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించినందున అపోలో హాస్పటల్ సి.ఓ.ఓ డాక్టర్ రాచకొండ రెడ్డప్ప రెడ్డి ఈ డాక్టర్ బృందాన్ని అభినందించి మీడియా మిత్రులకు తెలియచెప్పారు.ఈ సందర్భంగా డాక్టర్ వంశీ చైతన్య మాట్లాడుతూ నార్మల్ పబ్లిక్ ఇటువంటివి ఏమైనా మ్రింగిన వెంటనే త్వరితగతిన ఖాళీ కడుపుతో హాస్పిటల్ కి తీసుకుని వచ్చి డాక్టర్ని సంప్రదించవలెనని సూచించారు.

# మొక్కల పెంపకం ద్వారా పర్యావరణను పరిరక్షించుకోవచ్చు

## రంపచోడవరం ఎమ్మెల్యే శిరీష దేవి

**గంగవరం, పెన్ పవర్, జూన్ 5 :**
మొక్కల పెంపకం ద్వారా పర్యావరణాన్ని రక్షించుకోవచ్చని రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి అన్నారు. గురువారం గంగవరంలోని జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం, నవ్యాంధ్ర ప్రదేశ్ మొక్కలు నాటే కార్యక్రమానికి రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం డిఎఫ్ఓ రవీంద్ర ధామ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్, రంపచోడవరం సబ్ డిఎఫ్ఓ అనూష ముఖ్య అతిథులుగా హాజరై పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రంపచోడవరం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి మాట్లాడుతూ మన నియోజకవర్గంలో మనమందరం కలిసి పర్యావరణ పరిరక్షణ కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆమె అన్నారు. ఏజెన్సీలో ప్రతి పౌరుడు పర్యావరణం కాపాడుకునే విధంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు .ఏజెన్సీలో ప్రతి ఇంటిలోనూ వివిధ రకాలైన మొక్కలు నాటాలని ఆమె అన్నారు. ప్రభుత్వ భూములలో, వివిధ ప్రభుత్వ కార్యాల యాలలో, ప్రభుత్వ పాఠశా లలలో, చెరువుగట్లలో, రోడ్లకు ఇరువైపులా వివిధ రకాలైన మొక్కలు నాటాలని ఆమె అన్నారు. ఏజెన్సీలో పర్యావరణ పరిరక్షణ కాపాడుకుంటే మనందరం మంచి ఆరోగ్యకరంగా ఉంటామని ఆమె అన్నారు. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ద్వారా నవ్యాంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దే విధంగా ప్రతి వ్యక్తి ఒక్కొక్క మొక్క నాటి పర్యావరణ పరిరక్షణను కాపాడాలని ఆయన అన్నారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి వ్యక్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఏజెన్సీలో పర్యావరణ పరిరక్షణ కాపాడుకొనే విధంగా వివిధ రకాలైన చెట్లు మొక్కలు నరకకుండా కాపాడాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో ప్లాస్టిక్ సంచులు వాడకుండా సాంప్రదాయ సంచులు వాడాలని ఆయన అన్నారు. రంపచోడవరం డి ఎఫ్ ఓ రవీంద్ర ధామ మాట్లాడుతూ రంపచోడవరం డివిజన్ పరిధిలో రంపచోడవరం, అడ్డతీగల, మారేడుమిల్లి, పోక్స్ పేట, గోకవరం, రాజవొమ్మంగి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో బొగడ, రేలా, సంతోడియా, నాగమల్లి, పెద్దంబు, వేప మొక్కలు ఒక్కొక్క రేంజి పరిధికి ఎనిమిది వేల మొక్కలు చొప్పున పర్యావరణ పరిరక్షణ కాపాడే విధంగా టార్గెట్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ కొరకు రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, సబ్ డి ఎఫ్ ఓ జె.వి. సుబ్బారెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్ ,జిసిసి డివిజనల్ మేనేజర్ జి. పార్వతీశ్వరరావు, సర్పంచ్ కలుముల అక్కమ్మ, మాజీ ఎంపీపీ తీగల ప్రభ, మాజీ ఎంపీటీసీ బుల్లియమ్మ, టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పాము అర్జున, జనసేన మండల కమిటీ అధ్యక్షుడు సిద్దు, ఫారెస్ట్ సెక్షన్ అధికారులు అప్పారావు, నూకరాజు దొర, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రమణ ప్రశాంత్ కుమార్ వెలుగు ఏపీఎం షణ్ముకేశ్వరరావు ఉపాధి హామీ పథకం ఏపీవో ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 5 :**
ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పెద్దాపురం మండలం కట్టమూరు గ్రామంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, ఉపాధి హామీ సిబ్బంది గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షిస్తేనే మానవజాతికి మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై



ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ ఒక్కరూ కలిసి రావాలని, ప్లాస్టిక్ భూతాన్ని అంతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. భూమి మీద ఉన్న ప్రతీ జీవకోటికి ప్రాణాధారం చెట్లు అని, అలాంటిది మ్మొక్కను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైనా ఉందని, వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలంటే పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడిది శ్రీనివాస్, అడపా గంగాధర్, దిబ్బిడి రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి

# విగ్రహా ప్రతిష్ట

## సత్యవరంలో ఘనంగా భక్తులు పూజలు నిర్వహణ

**పెనుమంట్ర, పెన్ పవర్, జూన్-05**
మండలంలోని వెలగలేరు శివారు సత్యవరం గ్రామంలో వేంచేసియున్న స్వయంభు శ్రీ నాగవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి నూతన ఆలయ నిర్మాణం మరియు స్వామి వారి విగ్రహ ప్రతిష్ట గురువారం వైభవంగా జరిగింది. స్వామి వారికి అమ్మవారికి గత మూడు రోజుల నుండి భక్తిశ్రద్ధలతో భక్తులు పూజలు నిర్వహించారు. మూడో రోజైనా గురువారం ఆలయ కమిటీ విగ్రహ ప్రతిష్ట చేపట్టి అన్న సమారాధన ఘనంగా ఆలయ కమిటీ నిర్వహించింది.

వేడుకగా మరిడమ్మ

# పందిరిరాట మహోత్సవం

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 5:**
భక్తుల పాలిట కొంగుబంగారంలా విరాజిల్లుతున్న పెద్దాపురం మరిడమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఆషాఢమాసంలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి కీలక ఘట్టంగా భావించే పందిరి రాట మహోత్సవాన్ని వేదమంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ గురువారం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉత్సవాలు విజయవంతంగా సాగేందుకు పలు పూజా కార్యక్రమాలు నిర్వహించి అష్టదిక్పాలకులకు ఆహ్వానించి శుభ రాట వేశామని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, సిబ్బంది రమణ, వేద పండితులు, అర్చకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





# మాస్టర్‌గా మారిన అనపర్తి ఎమ్మెల్యే

## పర్యావరణం పై విద్యార్థులకు బోధించిన రామకృష్ణారెడ్డి

**పెదపూడి, పెన్ పవర్ జూన్ 5:**
పర్యావరణాన్ని పరిరక్షించడానికి విద్యార్థులు ముందంజలో ఉండాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విద్యార్థులకు బోధించారు. మండల కేంద్రమైన పెదపూడి లో శ్రీ విజ్ఞాన్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విద్యార్థులకు కొద్దిసేపు పాఠాలు బోధించారు. పర్యావరణం దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు పర్యావరణం దాని ఆవశ్యకతపై కాసేపు తరగతి గదులు ఉపాధ్యాయుడిగా మారి పాఠం బోధించారు. ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఏ సబ్జెక్టు అయినా చక్కగా చెప్పడంలో సిద్ధహస్తుడు. తరగతి గదిలోకి వెళ్ళగానే ఆయన టీచర్ గా మారిపోయారు. విద్యార్థులతో ఎమ్మెల్యేల కాకుండా ఒక పాఠశాల ఉపాధ్యాయుడిగా ప్లాస్టిక్ నివారణ మొక్కల పెంపకం పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలను 20 నిమిషాల పాటు చక్కగా వివరించారు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకోవాలని ఆయన సూచించారు. పర్యావరణ పరిరక్షణకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ముందు ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. శ్రీవిజ్ఞాన్ స్కూల్ కూడా ఈ మేరకు విద్యార్థులను తయారుచేసి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను పిల్లలకు అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. పాఠశాల ప్రారంభోత్సవం అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పాఠశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.






**నైతిక విలువలే మా ప్రమాణం: వీఎస్ఎన్ మాస్టర్...** మూడు దశాబ్దాలుగా పెదపూడి పరిసరాల్లో విద్యార్థులకు అవసరమైన సబ్జెక్టుతోపాటు నైతిక విలువలు కూడా బోధిస్తూ శ్రీ విజ్ఞాన స్కూల్ ముందుకు నడుస్తుంది వీఎస్ఎన్ మాస్టర్ తెలిపారు. శ్రీవిజ్ఞానంలో చదువుకున్న విద్యార్థులు గొప్ప గొప్ప స్థానాలను అధిరోహించడమే దీనికి నిదర్శనమని అన్నారు. ఈ పాఠశాలలో కూడా ఉన్నతమైన నైతిక విలువలను బోధిస్తూ క్రమశిక్షణతో విద్యార్థులకు విద్యాబోధన సాగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెదపూడి గ్రామ సర్పంచ్ కలవల కృష్ణమూర్తి, విద్యావేత్త ప్రముఖ సామాజిక కార్యకర్త వి. ఎస్. ఎన్. మాస్టారు, తెలుగుదేశం పార్టీ నాయకులు పుట్ట గంగాధర్ చౌదరి, అమ్మన్న చౌదరి, డిసి చైర్మన్ సాన శ్రీనివాసరావు, దత్తుడు, జనసేన నాయకులు నాగు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆల్ ఇండియా నేషనల్ పోలీస్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన బి.అప్పన్నకి అభినందనలు



**పెన్ పవర్, అమలాపురం, జూన్ 5 : -**

హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ నందు శిక్షణ పొందిన ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం కానిస్టేబుల్ బి.అప్పన్న నిన్న నాగార్జున యూనివర్సిటీ లో జరిగిన పోలీస్ సెలక్షన్ ట్రయిల్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ పోలీస్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైనందుకు హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లాడి వెంకటరమణ, ఎం.వి. సముద్రం, ముత్తాబత్తుల వెంకటరమణ,, తిక్క మురళి, కట్ట బుజ్జి, వాకపల్లి దొరబాబు, పిల్లి వందన, ఆకుల శివ, కర్రి ప్రసాదు - హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారని కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు.

## వైశ్య సంఘ రాష్ట్ర నాయకులు. బాస్కెట్బాల్ అసోసియేషన్ ట్రెజరర్ పచ్చిగోళ్ళ శ్రీనివాసరావు మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్సీ కుడుపూడి



**పెన్ పవర్, అమలాపురం, జూన్ 5 :**

అమలాపురం పట్టణానికి చెందిన వ్యాపారవేత్త. ప్రముఖ రాష్ట్ర వైశ్య సంఘ నాయకులు. బాస్కెట్బాల్ అసోసియేషన్ ట్రెజరర్ పనిచేసిన పచ్చిగోళ్ళ శ్రీనివాసరావు అనారోగ్యంతో మరణించారు. గత 25 ఏళ్ల నుండి అమలాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో కుడిపూడి గోపాలకృష్ణ గోఖల్. కే ప్రభాకర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి చిన్నారుల క్రీడా శిక్షణ కార్యక్రమంలో శ్రీనివాసరావు విశిష్ట సేవలు అందించారని ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు అన్నారు. ఆయన మృతి పట్ల అమలాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో బాస్కెట్బాల్ క్రీడాకారులు వాకర్స్ క్లబ్ ప్రతినిధులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.. ఈ కార్యక్రమంలో ఆకుల ఉమామహేశ్వరరావు. చప్పిడి శోభన్ బాబు. కుడుపూడి త్రినాథ్. మహబూబ్ షకిల. ముంగర ప్రసాద్. కుడుపూడి బుజ్జి. వాసర్ల సుబ్బారావు. చిప్పల సుబ్రహ్మణ్యం. మట్టపర్తి అచ్యుత్. పాల్గొన్నారు..

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**కాజులూరు, పెన్ పవర్ ,జూన్ 5:**

మండల పరిధిలోని ఇంజరం 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని కొలంక ఫీడర్,కొలంక ఇండస్ట్రీయల్ ఫీడర్‌లలో నిర్వహించే లైన్ మరమ్మతులు, ట్రీ ట్రిమ్మింగ్ పనుల కారణంగా జూన్ 6వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరానిలిపివేయ నున్నట్టు ఏపీఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.ఉదయ భాస్కర్ తెలిపారు. విద్యుత్ అంతరాయం జరగబోయే గ్రామాలు,కొలంక,చలివేంద్రాపాడు, నామవానిపాలెం,పొలమూరిపాడు, ఉప్పుమిల్లి ఏరియా ఆక్వా, ఇండస్ట్రీయల్ తదితర గ్రామాలలో విద్యుత్ సేవలు నిలిచిపోతాయ న్నారు.కావున వినియోగదారులు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

### యోగా దినోత్సవం సందర్భంగా

## పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతి ప్రధానోత్సవం

**ఏలూరు పెన్ పవర్ జూన్ 5 :**

అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా గ్రామ స్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి మండల స్థాయి లో 4వ రోజు యోగా సంబంధించి గ్రూప్ యోగాసానలు యోగా పాట, యోగా పెయింటింగ్, యోగా స్కిట్ మరియు రోల్ అంశాల పై స్త్రీ పురుషులకు పోటీలు నిర్వహించినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి సి హెచ్ పద్మావతి దేవి తెలిపారు.కార్యక్రమంలో తహశీల్దార్ బి. రమాదేవి,డిప్యూటీ ఎంపీడీవో సుందరి, పి.ఆర్. అర్ డి వేణుగోపాల్,పంచాయతీ కార్యదర్శి కె.వి.యల్.తనూజ, యోగా మాస్టర్ ఏ.వి.వి.సత్య నారయణ పాల్గొన్నారు.



# ఏన్నో ఏళ్లనాటి కల

## జగ్గంపేటలో పార్కు ఏర్పాటుకు శ్రీకారం

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 5:**

జగ్గంపేట గ్రామం పేరు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాలకు మారు పేరు. రాజకీయంగా జగ్గంపేట పేరు అందరికీ సుపరిచితమే. జగ్గంపేట అటు ఏజెన్సీ ప్రాంతానికి ముఖద్వారంగా ఉంటూ ఇటు మైదాన ప్రాంతాలకు అతి చేరువలో మధ్యలో మెట్టప్రాంతంగా విరాజిల్లుతుంది. పేరుకు మెట్టప్రాంతమే అయినప్పటికీ నాయకుల చొరవతో తాళ్ళూరు లిఫ్ట్, పురుషోత్తపట్నం ఫేజ్తో చివరి పంటల వరకు నీరందే పరి స్థితి ఉంది. జగ్గంపేట నియోజకవర్గంకు చెందినవారు మంత్రులుగా, ఎంపీలుగా, రాష్ట్రంలో ఉన్నత స్థాయిలో పదవులు చేపట్టారు. జగ్గంపేటలో ఎన్ని సదుపాయాలు ఉన్నా సరే నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పార్కు అనేది లేకపోవడం ఒక వెలితిగా మారింది. జగ్గంపేట ప్రజలకు అది అందని ద్రాక్షగా మారిపోయింది. సరదాగా సాయంత్రం కుటుంబంతో గడపడానికి జగ్గంపేటలో సరైన ప్రదేశం లేక పెద్దాపురం, రాజమండ్రి, కాకినాడ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. అలాగే ఉదయం సమయంలో వాకింగ్ చేసుకుందుకునేందుకు కూడా ఇక్కడ ఎటువంటి సౌకర్యం లేదు. గత ప్రభుత్వాలు పార్కు నిర్మిస్తామని చెప్పినప్పటికీ అది కార్యరూపం దాల్చలేదు. రాష్ట్ర రాజకీయాల్లో జగ్గంపేటకు ప్రత్యేక గుర్తింపు ఉన్నప్పటికీ జగ్గంపేటలో పార్కు అనేది ఏర్పాటు చేయకపోవడంపై జగ్గంపేట ప్రజలు సైతం నాయకులపై అసహనం వ్యక్తం చేసేవారు. ఏన్నో ప్రభుత్వ స్థలాలు ఉన్నా పార్కు ఎందుకు ఏర్పాటు చేయడంలేదని నాయకులను అడిగిన రోజులు లేకపోలేదు. నాయకులు ఏదో సాకులు చెప్పి తప్పించుకునేవారు. అయితే జగ్గంపేట నుంచి కాకినాడ వెళ్లే రోడ్డులో కోనేటివీధి శివారు హెచ్ పి బంక్ ఎదురుగా గతంలో డంపింగ్ యార్డు నిర్వహించేవారు. ఇది గ్రామానికి వచ్చే ముఖద్వారం వద్ద ఉండడంతో అధికారులు, నాయకుల చొరవతో ఆ డంపింగ్ యార్డును గుర్రప్పాలెం రోడ్డులో పుష్కరకాలువ వద్దకు తరలించారు. దీంతో కోనేటివీధి శివారు ప్రాంతాన్ని పంచాయతీ అధికారులు ప్రొక్లైన్లతో శుభ్రం చేయించారు. కాకినాడ రోడ్డు వెంబడి మొక్కలు నాటారు. ఈ ప్రదేశంలో చెత్త వేస్తే జరిమానా విధిస్తామని బోర్డులు సైతం ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రస్తుతం పార్కు నిర్మాణం జరుగుతుందని ఆ బోర్డులో పేర్కొనడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏన్నో ఏళ్ల నాటి కల నెరవేరుతుందని ఆనందపడుతున్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చొరవతో ఇక్కడ పార్కు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. అయితే ప్రస్తుతం స్థలం చదును చేశారు. ఉపాధి హామీ ద్వారా పార్కు నిర్మాణం జరుగుతుందని అధికారులు తెలిపారు. పార్కు నిర్మాణంపై అంచనా సిద్ధం చేసి నివేధికలు తయారుచేసే పనిలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. ఆ పార్కు ఎప్పుడు నిర్మిస్తారోనని ప్రజలు ఇప్పటి నుంచి ఎదురుచూపులు చూస్తున్నారు.






## డిఎస్సి - 2025 నిర్వాహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 5 :**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ అమరావతి వారి ఆదేశముల మేరకు ఏపీ మెగా డి ఎస్ సి - 2025- ఏపీ టీచర్ రిక్రూట్మెంట్ టెస్ట్ కాకినాడ జిల్లాలో నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. గురువారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారుల తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో 6 పరీక్ష కేంద్రాలలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, అవి 1. అయాన్ డిజిటల్ జోన్ ఐ డి జడ్ అచ్యుతాపురం రైల్వే గేట్ కాకినాడ , లోను 2, సాఫ్ట్ టెక్నాలజీ రాయుడుపాలెం జంక్షన్ కాకినాడ లోను , 3. ఆదిత్య ఇంజనీరింగ్ కాలేజ్ సూరంపాలెం , 4 ఆదిత్య ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సూరంపాలెం, 5.ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆదిత్య నగర్ సూరంపాలెం,6. ప్రగతి ఇంజనీరింగ్ కాలేజ్, సూరంపాలెం లోను పరీక్షలు నిర్వహించడం



జరుగుతుందని ఈ 6 కేంద్రాలలో 41,017 మంది అభ్యర్థులు జూన్ 6 2025 నుండి జూన్ 30,2025 వరకు ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 12-00 వరకు, మధ్యాహ్నం 2-30 నుండి 5-00 సాయంత్రం వరకు డీఎస్సీ - 2025 పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ పరీక్షలో నిర్వహణకు ఏడుగురు విద్యాశాఖ అధికారులను డిపార్ట్మెంట్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించడం జరిగినదని ఆయన తెలిపారు . పరీక్ష కేంద్రాలలో వికలాంగులకు సంబంధించి 87 మంది స్క్రయిబ్ లను నియమించడం జరిగిందని కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రము నకు లేటెస్ట్ ఫోటో , మరియు గుర్తింపు కార్డ్ తో తప్పక హాజరుకావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.డీఎస్సీ పరీక్ష కేంద్రాల సమాచారం కోసం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నందు డీఎస్సీ సమాచార కేంద్రము (డీఎస్సీ సెల్ ను) ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. పరీక్షల సమాచారం కోసం అసిస్టెంట్ డైరెక్టర్ 9492515116, సూపరింటెండెంట్ 7799698462, సీనియర్ అసిస్టెంట్: 7989750963, ఫోన్ నంబర్ లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మేము సైతం

**అమలాపురం పెన్ పవర్, జూన్ 5:**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మేము సైతం అంటూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించే మార్గాలను అన్వేషించి ప్రత్యామ్నాయ మార్గాలను ఆచరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి పురజనులకు పిలుపునిచ్చారు. స్థానిక గడియార స్తంభం సెంటర్ నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించకపోతే జరిగే పరిణామాలను తెలియచేయడానికి భూ గ్రహం విశిష్టతను ప్రపంచానికి చాటి చెప్పడానికి ప్రతి ఏటా ప్రపంచపర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ప్రకృతి లోనికి అబ్బడి ముబ్బడిగా వచ్చి చేరుతున్న ప్లాస్టిక్ వలన అనేక అనర్థాలు చోటు చేసుకుంటున్న తరుణంలో "ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం" చేయడమనే అంశాన్ని 2025 సంవత్సర ఇతివృత్తంగా తీసుకున్నారన్నారు. కోనసీమ జిల్లాలో 4 లక్షల 25 వేల మొక్కలను పాఠశాలలు, వసతి గృహాలు, కాలువలు, డ్రైన్లు, గట్లపైన రహదారులకిరువైపులా నాటాలని లక్ష్యంగా నిర్దేశించారన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను స్వీకరించిన్నప్పుడే కోనసీమ జిల్లా హరిత శోభిత జిల్లాగా రూపాంతరం చెందుతుందన్నారు. ప్రపంచం ఎదుర్కొంటున్న కాలుష్య సంబంధిత సమస్యలకు మూలం శిలాజబంధనాల వాడకం విపరీతంగా పెరగడమేనని, సౌరశక్తి వాడకంపై దృష్టిసారించకుండా శిలాజ ఇంధనాల వినియోగం అధికం చేయడం వల్లే ప్రకృతి వైవిధ్యంలో తీవ్రమైన అనర్థాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని ప్రతి ఒక్కరూ పర్యావరణ సమతుల్యత పట్ల సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నారు. మానవ మనుగడకు రక్షణకవచం లాంటి ప్రకృతిని విధ్వంసం చేయడం మనల్ని మనం ప్రమాదంలో పడేసుకోవడమేననీ, మన చుట్టూ ఆవరించి ఉన్న ప్రకృతిని నిర్లక్ష్యం చేయరాదన్నారు. ప్రకృతిలో లభ్యమయ్యే వనరులను అవసరాలకు మించి వినియోగించడం, ధనాశతో, దురాశతో దూరదృష్టి కోల్పోయి, పర్యావరణానికి చేటుతేవడం మానవ మనుగడకు పెను ముప్పుని పచ్చదనమే ప్రపంచ మానవాళికి నిజమైన ధనమన్నారు. మానవాళి మనుగడకు మూలాధారమైన ధరిత్రి పదిలంగా ఉండాలంటే పచ్చని ప్రకృతిని పరిరక్షించుకోవాలన్నారు. స్థానిక శాసనసభ్యులు



అయితా బత్తుల ఆనందరావు ప్రసంగిస్తూ ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడు తుందన్నారు. అవాంఛనీ యమైన వాతావరణ మార్పులను అరికట్టి, కాలుష్యాన్ని కొంత వరకైనా నిరోధించ గలిగితేనే భూమిపై జీవరాశుల అస్థిత్వం కొన సాగుతుందన్నారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ పై ప్రభుత్వం నిషేధం విధించిందన్నారు. ఆధునికత, సాంకేతికత ప్రభావంతో రేడియేషన్ పెరిగి మనచుట్టూ ఉన్న పలురకాల పక్షి జాతులు అంతరించి పోవడం చూస్తున్నామనీ ప్రకృతి సమతుల్యం లోపించ డంతో జీవవైవిధ్యం దెబ్బతిని మానవ నివాసయోగ్యం కాని ప్రదేశంగా భూగ్రహం పరివర్తన చెందుతుంద న్నారు. పర్యావరణ వ్యవస్థను పచ్చదనంతో పునఃప్రతిష్ఠించడానికి ప్రణాళికలు రచించి అమలు చేయాలన్నారు. ప్రకృతిలో సాంప్రదాయేతర ఇంధనాల వనరుల వాడకం ద్వారా సహజ సిద్ధమైన, కలుషిత రహి తమైన వాతావరణాన్ని పునర్జీవింపచేయాలన్నారు. ఈ కాలుష్య కట్టడికి కాలుష్య నియంత్రణ మండళ్లతోపాటు ఇతర ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు ఇలా సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఆలోచన చేయాలన్నారు ప్లాస్టిక్ పునర్వినియోగం పై దృష్టి పెట్టాలన్నారు. ప్లాస్టిక్లోని రసాయనాలు పర్యావరణానికి, సకల జీవులకూ హాని కలిగిస్తు న్నాయన్నారు. ప్రధానంగా మానవ శరీరంలోని హార్మోన్ వ్యవస్థను అస్తవ్యస్తం చేయడంతో పాటు క్యాన్సర్ వంటి వ్యాధులు ప్రబలుతు న్నాయన్నారు. ప్లాస్టిక్ కు బదులు సంప్రదాయ గుడ్డ సంచులు, జనపనార బ్యాగులు, విస్తళ్లు, పేపర్ గ్లాసులు తదితర ప్రత్యా మ్నాయాలు వాడాలన్నా రు. పురపాలక సంఘ చైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి మాట్లా డుతూ స్వచ్ఛభారత్- స్వస్థ భారత్ సాధనకై సుస్థిరాభివృద్ధితో కూడిన స్వయం సమృద్ధి భారత్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాల న్నారు. ప్రకృతితో మానవునికి అవినాభావ సంబంధం ఉందని, పర్యావరణ పరిరక్షణకై బహుముఖ పాత్ర పోషిం చాలని సూచించారు. అటవీ క్షీణత - పెరుగుతు న్న కాలుష్యం, మానవ తప్పిదాలు పర్యావరణ ప్రకృతి విధ్వంసం వంటి అంశాలపై దృష్టి సారిం చాలన్నారు. ప్రకృతి వాతావరణ, పర్యావరణ సమతుల్యత మానవ మనుగడకు ఎంతో అవసరమన్నారు. చివరిగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేసి పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అమ్మడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, ఆర్డీవో కె మాధవి, ఎంపీడీవో బాబ్జి రాజు, తాహసిల్దార్ అశోక్ మున్సిపల్ అధికారిని రాణి, టిడిపి నాయుకులు మెట్ల రమణబాబు, చంద్రమౌళి స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ట్యాంకులను శుభ్రపరచరు.. వృధాను అరికట్టరు

**ఏలూరు జూన్ 5 పెన్ పవర్ :**
వేసవికాలం సమీపించినా గ్రామాల్లో అధికారులు నీటి పథకాలపై దృష్టి సారించడం లేదు. దెందులూరు నియోజకవర్గం పెదవేగి మండలం జగన్నాధపురం గ్రామంలో పలుచోట్ల తాగునీటి ట్యాంకుల నిర్వహణ అధ్వానంగా మారింది. కుళాయిల మూతలు విరిగిపోయి, కొన్నిచోట్ల పైపులు పగిలిపోయి, తాగునీటిని కుళాయిలకు సరఫరా చేసే ఓహెచ్ ఆర్‌ల పైపులు పగిలిపోయి, నాచు పట్టి, తాగు నీరు వృధాగా రోడ్లపై ప్రవహిస్తోంది. గ్రామంలో 300కు పైగా నివాస గృహాలు ఉన్నాయి. రెండు వేలకు పైగా జనాభా ఉన్నారు. గ్రామంలో తాగునీటి సరఫరా సక్రమంగా లేదు అని స్థానికులు వాపోతున్నారు. ఈ గ్రామ పంచాయతీకి 15 ఆర్థిక సంఘం నిధుల నుండి గత ఐదేళ్లలో రూ. 13 లక్షల 76 వేల 220 నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులను కార్యాలయం నిర్వహణకు, తాగునీటి సరఫరాకు, పారిశుధ్య నిర్వహణకు, పారిశుధ్య సిబ్బంది జీతాలకు ఉపయోగించామని అధికారులు చెబుతున్నా, గ్రామంలో ఎక్కడ పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా జరగడం లేదని, కనీసం కుళాయిలకు మూతలు విరిగిపోయిన వాటికి మరమ్మతులు చేయకపోవడంతో తాగునీరు వృధాగా పోతుందని స్థానికులు విమర్శిస్తున్నారు. గ్రామంలో డంపింగ్ యార్డు సమస్య గత ఐదేళ్లుగా నెలకొన్నా, వైకాపా ప్రభుత్వంలో ఆ సమస్యకు పరిష్కారం లభించలేదని, కూటమి ప్రభుత్వంలోనైనా గ్రామంలో డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామంలో ఉన్న మూడు తాగునీటి ట్యాంకులు కూడా నెలల తరబడి శుభ్రతకు నోచుకోవడం లేదని, క్లోరినేషన్ ఊసే లేదని, గ్రామంలో 50 శాతానికి పైగా కుళాయిల ద్వారా కలుషిత నీరు సరఫరా అవుతుందని, ఆ నీటిని తాగి ఎక్కడ వ్యాధుల బారిన పడతామోనని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో నెలకొన్న పరిస్థితులపై మండల స్థాయి పర్యవేక్షణ అధికారుల జాడ లేకపోవడంతో తమ సమస్యలను పరిష్కరించే నాధుడు కోసం గ్రామస్తులు ఎదురుచూస్తున్నారు.







## డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం
# శుచికరంగా చేయండి
### ఎంపీడీవో బి కె ఎస్ ఎస్ వెంకట రామన్





**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 5**
మధ్యాహ్న భోజనం పౌష్టికాహారం,శుచికరంగా చేయాలని మండల అభివృద్ధి అధికారి వెంకట్రామన్ 'నిర్వహకులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న ' డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక నిర్వాహకులకు గురువారం జరిగిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలల పరిసరాలు, వంట పాత్రలు, వంటశాల, పరిశుభ్రంగా ఉండాలన్నారు. ప్రభుత్వం వారు జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి రోజువారీ మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారుచేయాలన్నారు. మండల విద్యాశాఖాధికారి పి.వరప్రసాదరావు మాట్లాడుతూ వంట నిర్వహకులు వంట ప్రాంత పరిసరాలతో పాటు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్వైజర్ మూర్తి, ఏ.ఎన్.ఎమ్లు, ఉపాధ్యాయుడు ఎస్.వి.వి.ఎన్.ఎస్. ప్రసాద్, ఆఫీస్ కంప్యూటర్ ఆపరేటర్ ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

## వెన్నుపోటు దినం విజయవంతం చేసిన
# ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు
### - పిఎసి సభ్యులు ముద్రగడ బహిరంగ లేఖ

**కిర్లంపూడి,పెన్ పవర్,జూన్ 5:**
మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి ప్రత్తిపాడు నియోజకవర్గం నలుమూలల నుండి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం ప్రత్తిపాడులో నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమం విజయవంతం కావడంతో ముద్రగడ పద్మనాభం నియోజకవర్గ ప్రజలకు, అభిమానులకు,స్నేహితులకు, వైసిపి కార్యకర్తలకు బహిరంగ లేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ ఎంతో ఉత్సాహంతో ఎండను కూడా లెక్కచేయకుండా భారీ సంఖ్యలో తరలివచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. వెలకట్టలేని ప్రేమ, మీలో కల్మషం లేని నవ్వు, అభిమానం ఉత్సాహం చూసి నాకు నేను చలించిపోయానన్నారు. ఆరోగ్యం కొంచెం ఇబ్బంది పెట్టడం వల్ల వైసిపి తలపెట్టిన కూటమి ప్రభుత్వం వెన్నుపోటు కార్యక్రమానికి నేను హాజర కాలేకపోయినందుకు క్షమించమని లేఖలో పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాల బంధం, ఈరోజుకి మా కుటుంబంపై ప్రేమ చూపడం మా అదృష్టం అన్నారు. మీ ప్రేమ ఎప్పటికీ మరువలేనని, మీ సేవకే బద్ధులై ఉంటామని మనస్ఫూర్తిగా హామీ ఇస్తూ మరొక్కసారి శిరసు వంచి ప్రతి ఒక్కరికి పేరుపేరునా పాదాభివందనాలని లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీసు వారు ఇచ్చిన సహకారానికి ముద్రగడ ధన్యవాదాలు తెలియజేశారు.



# చారిత్రాత్మక తీర్పుకు ఏడాది
### టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుంకర పావని

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 5 :**
వైసీపీ అరాచక పాల నుండి విముక్తి కోరుకుంటూ ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వానికి మద్దతునిస్తూ 2024 ఎన్నికలలో చారిత్రాత్మక తీర్పునిచ్చిన ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు కాకినాడ సిటీ మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.అపారమైన నమ్మకంతో పూర్తి భరోసాతో చంద్రబాబు సారధ్యంలోని కూటమికి 94% స్ట్రైక్ రేటుతో చారిత్రాత్మక విజయాన్ని అందించి జూన్ 4 నాటికీ ఏడాదికావస్తున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు గత ప్రభుత్వం తాలూకు చేదు అనుభవాల నుండి ప్రజలకు ఊరటనిస్తూ ప్రజలు స్వేచ్ఛ వాయువుకించుకుంటున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇతర నాయకులను సమన్వయం చేసుకుంటూ ప్రజారంజక పాలన అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అనుభవజ్ఞులైన చంద్రబాబు నాయుడు సారథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజల ఆదరాభిమానాలు నిరంతరం ఉంటాయని ఆమె అన్నారు. రాష్ట్రాన్ని అన్ని విధాల ఆదుకుంటున్న కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలి పారు. గత పాలనలో అస్తవ్యస్తంగా ఉన్న రాష్ట్రం గాడిలో పడడంతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. గత పాలన లో జరిగిన అవకతవకలను సరిచేస్తూ ఆర్థికంగా నిలదొక్కు కుంటూ సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ అభివృద్ధికి శ్రీకారం చుడుతూ అన్ని రంగాలలోనూ ముందుకు దూసుకుపోయే విధంగా ప్రణాళికాబద్ధమైన పాలన కూటమి అందించిందని అన్నారు.రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సంక్షేమం రాష్ట్రానికి రాష్ట్ర ప్రజలకు మేలు జరిగే విధంగా చంద్రబాబు,యువనేత లోకేష్ బాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని ఇది రాష్ట్ర భవిష్యత్తుకు ఎంతో ఆశాజనకంగా మేలుకరంగా ఉండబోతుందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.



# గొల్లపాలెం పీహెచ్‌సీలో మొక్కల నాటే కార్యక్రమం
### ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అవగాహన
### ఒంటితాడి పంచాయతీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం





**కాజులూరు,పెన్ పవర్ ,జూన్ 5:**
ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ,పీహెచ్ సీ, సచివాలయ సిబ్బంది సంయుక్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పీహెచ్‌సీలో జరిగిన కార్యక్రమంలో వైద్య సిబ్బంది,గ్రామ సర్పంచ్ పోతురాజు ప్రసన్న మౌనిక,కూటమి నాయకులు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కె. రవి ప్రసాద్ ప్రతిజ్ఞ చేయించారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాము లవ్వాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డాక్టర్ ఎన్. సౌజన్య, సర్పంచ్ ప్రసన్న మౌనిక మాట్లాడారు.వారు మాట్లాడుతూ "పర్యావరణ కాలుష్యం మన ఆరోగ్యానికి ముప్పుగా మారిందన్నారు.దీన్ని తగ్గించేందుకు మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడం కీలకం అన్నారు .ప్రతి ఒక్కరు ఈ బాధ్యతను తీసుకోవాలి" అని సూచించారు.పర్యావరణ పరిరక్షణ లో ప్రతి ఒక్కరి పాత్ర కీలకం కావాలని సూచించారు.గ్రామ గ్రామాన ఈ తరహా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం నింపాలని గొల్లపాలెం పంచాయతీ కార్యదర్శి కె.రవి ప్రసాద్ పేర్కొన్నారు.అలాగే దుగ్గుదుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ సుప్రియ,డాక్టర్ స్వాతి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అలాగే ఒంటి తాడి గ్రామ సర్పంచ్ నెల్లి బ్రహ్మాజీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో అంగర శ్రీను, కోకా హరి, డాక్టర్ సౌజన్య, డాక్టర్ డిసివిఎల్ శ్రేయ,ఏ.సుజాత, డి.వైకుంఠ రావు, డి.శామ్యూల్ రాజు,ఎ.లోవ లక్ష్మీ, జి.దొరబాబు, ఎ.శ్రీనివాస రావు, వి.మంగదేవి, ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది కార్యదర్శి కె.రవి ప్రసాద్,జేఈ రూపా, సమీర్ శర్మ,భాగ్య, శ్రీవాణి,ప్రశాంత్, విమల,తాతరావు తదితరులు.

# నిర్వాసితులకు భూములు పరిశీలించిన పిఓ

**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జూన్ 5:**
చింతూరు డివిజన్లో గల పోలవరం ప్రాజెక్టు నిర్వాసిత గ్రామమైన కొండరాజుపేట గ్రామస్తులకు జీలుగుమిల్లిలో గురువారం భూములు పరిశీలించారు. ఆ గ్రామస్తులకు భూమికి భూమి 160 ఎకరాలు, ఇంటి స్థలాల కొరకు 22 ఎకరాలు భూమిని చూపటం జరిగిందని ఇన్చార్జ్ తహసిల్దారు ఉదయ్ తెలిపారు. నిర్వాసితుల భూమిని పరిశీలించిన వారిలో చింతూరు ఐటిడిఏ పి ఓ అపూర్వ భరత్, స్పెషల్ కలెక్టర్ సరళ వందనం ,ఎస్ డి సి బలరామకృష్ణ ,కూనవరం తహసిల్దారు వెంకటేశ్వర్లు, విఆర్ఓ తులసి, విలేజ్ సర్వేరు అబ్రార్, కొండరాజుపేట గ్రామస్తులు పాల్గొన్నారు.



## కేశవస్వామి అన్నదాన పథకానికి
# విరాళం అందించిన భక్తులు

**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 5**
ఆత్రేయపురం మండలంర్యాలి గ్రామంలో వేంచేసియున్న పురాతనమైన దేవాలయం జగన్మోహిని కేశవ స్వామి ఆలయం కేశవ స్వామి దర్శనానికి తెలుగు రాష్ట్రాల నుండే కాకుండా భారతదేశ నలు దిక్కుల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు.గురు వారం ఆలయ సన్నిధిలో స్వామివారి మేలుకొలుపు సేవ విశిష్ట పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు వాడపల్లి సీతారామాచార్యులు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకునితీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయంలో జరిగే నిత్య అన్నదాన పథకానికి విరాళాలు సమర్పించారు. ర్యాలి గ్రామానికి చెందిన పేర్చెర్ల శాన్విత రాజు,50,116 పేర్చెర్ల నాగ వెంకట అనిందిత్ వర్మ 10,116రూ,పేర్చెర్ల భాను రిధి వారు5,000 రూ,. ఏలూరు పట్నానికి చెందిన చెరుకు నీడి ఉదయ్ కిషన్, హేమలత దంపతులు వారి కుమార్తెల పేరున చిరంజీవి చోళ లతీక్ష, చిరంజీవి రిత్యా శ్రీ 5,116 రూ, విరాళంగా అందజేశారు.వీరిని ఆలయ వేద పండితుల అవదాని వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారి దత్తు స్వామి వారి చిత్రపటం చరిత్ర కలిగిన పుస్తకం శేష వస్త్రం తో సత్కరించారు.







## ఏలేశ్వరం లయిన్స్ క్లబ్ పేద గిరిజనులకు
# చీరలు పంపిణీ

**ఏలేశ్వరం, పెన్ పవర్,జూన్5:**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఏలేశ్వరం ఆధ్వర్యంలో నిరుపేద గిరిజనులకు చీరలు పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ ఎన్.వి.బి.యస్.యస్. ప్రసాద్ ఏలేశ్వరం లయన్స్ క్లబ్ ని గురువారం సందర్శించారు.గవర్నర్ ప్రసాద్ కు ఏలేశ్వరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు అనుసూరి నాగేశ్వరరావు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.ఈ మేరకు గవర్నర్ ప్రసాద్ చేతుల మీదుగా 25 మంది నిరుపేద గిరిజనులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు ఊర రాజబాబు, కప్పల నాగభూషణం,అలమండ దుర్గాప్రసాద్,గొల్లపూడి గణేష్, జ్యోతుల శ్రీనివాస్,తాండూరు రాము తదితరులు పాల్గొన్నారు.



### కాకినాడ కోర్టు ప్రాంగణంలో ఘనంగా

# ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 5 :**
ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కాకినాడ బార్ అసోసియేషన్, మైత్రేయి ఉమన్స్ ఆర్గనైజషన్, ఆంధ్రప్రదేశ్ బయోడైవర్సిటీ బోర్డు సంయుక్తం గా కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ సహకారంతో కాకినాడ కోర్టు ప్రాంగణం లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా గా నిర్వహించారు. కార్యక్రమం లో భాగం గా ముందుగా కోర్టు ప్రాంగణాన్ని న్యాయవాదులు,వినియోగదారుల కోర్టు సభ్యులు,ప్లీడర్ గుమస్తాలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, శుభ్ర పరిచి, చెత్త ను, ముఖ్యం గా ప్లాస్టిక్ వ్యర్ధా లను ఏరివేశారు.




తరువాత ఈ సంవత్సరం పరియావర్ణ దినం యొక్క ఉద్దేశ్యం ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం కాబట్టి, ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేస్తామని శపధం చేసారు.కార్యక్రమానికి ముఖ్యాతిధి గా వ్యవహరించిన, ఎపి బయో డైవర్సిటీ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీ వి సత్య ప్రసాద్ గారుమాట్లాడుతూ ప్రతిరోజూ పర్యావర్ణ దినం గా పరిగణించి, పర్యావర్ణహిత దైనందిక చర్యలు చేపట్టాలని అన్నారు, ఓఎన్జిసి వారి సౌజన్యం తో ఇచ్చిన జ్యూట్ బాగులు, ప్లాస్టిక్ సంచులకు ప్రత్యామ్నాయంగా పంచారు. అనంతరం కాకినాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలూరి సుబ్రహ్మణ్యం అందరికి మొక్కలు పంచారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించి పర్యావరణాన్ని, భూమిని కాపాడాలన్నారు. బార్ అసోసియేషన్ కార్యనిర్వహణ కమిటీ వారు పర్యావర్ణానికి హితమైన పద్ధతులు వ్యక్తిగతం గాను, కోర్టు ప్రాగణం లోను పాటించి, ప్రజలలో కూడా ఈ విషయమై చైతన్యం తేవడానికి ప్రయత్నిస్తామన్నారు. వినియోగదారుల కమిషన్ సభ్యులు మైత్రేయి వుమన్స్ అర్గనైజషన్ అధ్యక్షులు చెక్కా సుశీ మాట్లాడుతూ తమ కోర్టు లోను నిత్యం తమ సంస్థ ద్వారా పర్యావర్ణ హిత కార్యక్రమాలు చేపడతామని, దానికి తగ్గట్లు గా వ్యవహరిస్తామని, ముందులో ప్లాస్టిక్ రహిత జీవితం చాలా కష్టమనిపించినా, అవవాటు అయిన తరువాత ప్లాస్టిక్ వాడాలంటే చిరాకనిపిస్తుందని అన్నారు. మరో సభ్యులు చాగంటి నాగేశ్వరావు మాట్లాడుతూ ఇప్పటికే వినియోగదారుల కోర్టు ను ప్లాస్టిక్ రహిత ప్రాంగణము గా ప్రకటించి,ప్లాస్టిక్ బాన్ చేసామని తెలిపారు. తరువాత కోర్టు ప్రాంగణం లో మొక్కలు నాటి జనగణమన గీతంతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో కల్పకం ఏచూరి మహిళా శక్తి అధ్యక్షులు సత్యవాణి, ఈషా ఉమెన్స్ అర్గనైజషన్ అధ్యక్షులు డాక్టర్ రమాదేవి, స్నాప్ సంస్థ అధ్యక్షులు శ్యామ్, బార్ అసోసియేషన్ కార్యదర్శి చెక్కపల్లి చంటి, ఉపాధ్యక్షులు పెన్మాత్స రామచంద్ర రాజు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

# ఎమ్మెల్యే కొండబాబు

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 5 :**
ముమ్మిడివరం నియోజకవర్గం నందు గోదావరి ప్రమాదంలో మృతి చెందిన కాకినాడ నగరానికి చెందిన విద్యార్థులు సబ్బిత క్రాంతి కిరణ్,సబ్బిత పాల్ అభిషేక్ ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి



సహాయ నిధి నుండి ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అందించిన 4 లక్షల రూపాయల ఆర్థిక సహాయ చెక్ ను చిన్నారుల తల్లిదండ్రులకు కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు అందజేశారు. స్థానిక యాళ్ల వారి కాంప్లెక్స్, జగన్నాధపురం నందు గురువారం నిర్వహించిన పరలోక పిలుపు కార్యక్రమంలో కొండబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ సముద్ర స్నానానికి వెళ్లి మే 26 న ముమ్మిడివరం లంక ప్రాంతంలో స్నానానికి దిగి 8 మంది విద్యార్థులు చనిపోవడం జరిగిందని,వారిలో కాకినాడకు చెందిన సబ్బిత క్రాంతి కిరణ్, సబ్బిత పాల్ అభిషేక్ మృతి చెందడం చాలా బాధాకరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ కృష్ణకుమారి, ఆర్.ఐ.బత్తిన రాజు,మల్లిపూడి వీరు, పలివెల రవి అనంత కుమార్, చింతపల్లి తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సానా 'ప్రజా దర్బార్'



**కాకినాడ.పెన్ పవర్ జూన్ 5 :**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆదేశాల మేరకు శుక్ర వారం ఉదయం 10 గంటలనుండ ఏడిపి రోడ్డు కొప్పవరం జంక్షన్ సమీపం లోని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు క్యాంప్ కార్యాలయం లో "ప్రజా దర్బార్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీ సానా సతీష్ బాబు క్యాంపు కార్యా లయ ఇన్చార్జ్ మేకా లక్ష్మణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. కావున కాకినాడ పరిసర ప్రాంతాల ప్రజా నీకం ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాల్సిందిగా ఆ ప్రకటనలో కోరారు.

# ఏలేశ్వరం మండలంలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 5:**
మండల పరిధిలోని పలు గ్రామాల్లో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఎన్డీఏ కూటమి శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి గ్రామంలో ప్రతి ఇంట మొక్కలు నాటాలని ఇచ్చిన పిలుపు ఎన్డీఏ కూటమి శ్రేణులు తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామాలలో మొక్కలు నాటడం, పర్యావరణ సమతౌల్యత ప్రతిజ్ఞ చేయడం, మనవహారంగా ఏర్పడి వాతావరణ పరిరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు . ఎక్కడికక్కడ మొక్కలు నాటుతుండడంతో గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.

**లింగంపర్తిలో....**
రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి మొక్కల వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా లింగంపర్తి గ్రామంలో ఎస్. డబ్ల్యూ. పీ. సి. దగ్గర ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి జ్యోతుల పెదబాబు ఎన్డీఏ కూటమి నాయకుడు పెంటకోట మోహన్, లింగంపర్తి సొసైటీ మాజీ అధ్యక్షుడు చిక్కల లక్ష్మణ్ రావు,ఎస్సీ సెల్ కార్యదర్శి నూకతాటి ఈశ్వరుడు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ పెంటకోట కృష్ణ, ఎన్ ఆర్ జి ఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ కె. నాగు, సచివాలయ సిబ్బంది వీఆర్వోలు పాల్గొన్నారు.

**సి. రాయవరంలో..**
వనమహోత్సవ కార్యక్రమాన్ని సి.రాయవరం గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకు ని, ఎన్డీఏ కూటమి శ్రేణులు ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణం పై రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన సందేశాన్ని చదివి ప్రతిజ్ఞ చేశారు. పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో ప్లకార్డులతో ర్యాలీ చేపట్టి పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యత, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, ప్లాస్టిక్ వాడకని తగ్గించాలని నినదించారు. ఈ కార్యక్రమంలోకూటమి నాయకులు పలివెల వెంకటేశ్వరరావు, పలివెల శ్రీనివాస్, గ్రామ సచివాలయ సెక్రెటరీ మణికంఠ, బత్తుల గోపి, పలివెల వెంకటేష్, బొట్టా సురేష్, ఈపి ప్రసాద్ దేవరరాజు, ఈపి స్వామి, ఒమ్మి వెంకట రమణ, హరితాంధ్ర అభివృద్ధికి తోడ్పడుతారని మొక్కను నాటి స్వచ్ఛ హరితాంధ్రాగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

**జె అన్నవరం గ్రామంలో...**


లింగంపర్తిలో....


సి రాయవరంలో పర్యావరణ సమతుల్యత ప్రతిజ్ఞ..


జె అన్నవరం గ్రామంలో...

రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన కోటి మొక్కల వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జె .అన్నవరం గ్రామంలో గ్రామ సచివాలయం దగ్గర ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సచివాలయ ప్రాంగణంలో కొబ్బరి మొక్కలు నాటారు. ఉసిరిక చెట్లు వేశారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, వాటిని పోషించే బాధ్యత వారే తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, వైస్ సర్పంచ్, వార్డ్ మెంబర్లు, ఎన్డీఏ నాయకులు, గ్రామ పెద్దలు , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.అలాగే మండలంలో పెద్దనాపల్లి, తిరుమాలి, తూర్పు లక్ష్మీపురం, రమణయ్యపేట, సిరిపురం, పేరవరం, భద్రవరం, మర్రి వీడు తదితర గ్రామాల్లో ఆయా గ్రామ సచివాలయాల వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటి రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్ దిశగా తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా సచివాలయాల సిబ్బంది, గ్రామ పెద్దలు, ఎన్డీఏ కూటమి శ్రేణులు పాల్గొన్నాయి.

### టిసిఎస్ ప్రాంగణ ఎంపికలో

# ఆదిత్య విద్యార్థుల విజయదుందుభి

### 485 మంది ఆదిత్య డిగ్రీ విద్యార్థుల ఎంపిక

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 5 :**
ప్రముఖ మల్టినేషనల్ కంపెనీ టిసిఎస్ నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో స్థానిక ఆదిత్య డిగ్రీ, పీ.జి కళాశాలల(స్వయం ప్రతిపత్తి)కు చెందిన 485 మంది విద్యార్థులు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీ.జి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలియజేశారు.ఈ క్యాంపస్ డ్రైవ్లో 485 మంది విద్యార్థులు ఆదిత్య డిగ్రీ కళాశాలల కాకినాడ క్యాంపస్ నుండి ఎంపికైనట్లు అకడమిక్ డైరెక్టర్ నాయుడు తెలియజేసారు. ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా టిసిఎస్ కంపెనీకు వందల సంఖ్యలో డిగ్రీ విద్యార్థులు ఎంపికై 'ఆదిత్య' అంటేనే కార్పోరేట్ ఉద్యోగాలు అని నిరూపిస్తున్నారని ఆయన తెలిపారు.డిగ్రీ మొదటి రోజు నుండే మేము అందిస్తున్న క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్, పియర్సన్ మీ ప్రో ద్వారా ఇంగ్లీష్ కమ్యూనికేషన్ స్కిల్స్, కోడింగ్, గ్రూప్ డిస్కషన్స్, సర్టిఫికేషన్ కోర్సుల వల్లే ఈ విజయం సాధ్యమైంది అని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా టిసిఎస్ లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను,వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులను విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన అధ్యాపక బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషా రెడ్డి, ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ ఎన్. సుగణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు, ఆదిత్య డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్స్ కె. కరుణ, డి. బ్యూలా,ఎమ్.డి షాహిద్దీన్, ప్లేస్మెంట్ కో-ఆర్డినేటర్స్ అభినందించారు.




### వెన్నుపోటు దినం కార్యక్రమంలో

# భాగస్వాములైన మహిళలకు కృతజ్ఞతలు

## వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 5 :**
ఏడాదిగా మహాశక్తి పథకం అమలుకు నోచుకోక కూటమి ప్రభుత్వం చేతిలో మోసపోయిన మహిళలు జూన్ 4 న వైసిపి ఆధ్వర్యంలో జరిగిన వెన్నుపోటు దినం కార్యక్రమంలో భాగస్వాములై విజయవంతం చేసిన మహిళలందరికీ వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి కృతజ్ఞతలు తెలిపారు. మహాశక్తి పేరుతో మహిళలకు అది చేస్తాం ఇది చేస్తాం అంటూ మహా ప్రగల్బాలు పలికిన చంద్రబాబు మహిళలను మహా మోసం చేశారని ఏడాదిగా ఒక్క పథకాన్ని కూడా అమలు చేయలేక చేతులెత్తేసారని ఈ సందర్భంగా ఆమె విమర్శించారు.ఆడబిడ్డ సహాయనిధి అంటూ తల్లికి వందనం అంటూ ఖాతాల్లో డబ్బు జమ చేస్తామంటూ బూటకపు మాటలు పలికిన చంద్రబాబు పథకాలను అమలు చేయలేక తల్లులందరికీ హ్యాండ్ ఇచ్చారని ఆమె ఎద్దేవా చేశారు.దీపం పథకం అంటూ మూడు సిలిండర్లు ఫ్రీ అంటూ గ్యాస్ కబుర్లు చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం గ్యాస్ ను బుస్సుమని మండించి ధర పెంచేసిందని అన్నారు. మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పిస్తామంటూ గొప్పలు చెప్పిన చంద్రబాబు ప్రభుత్వం పథకాన్ని అమలు చేయలేక తుస్సు మనిపించిందని అన్నారు. మహిళలకు రక్షణ కల్పిస్తాం మహిళల జోలికి వస్తే తాట తీస్తాం మిస్సయిన బాలికలను యువతులను వెనక్కి రప్పిస్తాం అంటూ కబుర్లు చెప్పిన కూటమి ప్రభుత్వ నాయకులు మహిళల రక్షణ పట్ల చిత్తశుద్ధి చూపించలేక వారు చెప్పిన మాటలన్నిటిని చేసిన వాగ్దానాలన్నిటిని తీసుకున్న వినతులను చెత్తబుట్టకే పరిమితం చేశారని ఆమె ఎద్దేవా చేశారు. ఈ విధంగా మహిళలను ఏడాదికాలంగా అన్ని విషయాలలోనూ మోసం చేసిన ప్రజలను వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైసీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమంలో ప్రభుత్వం చేతిలో మోసపోయిన ప్రతి మహిళ పాల్గొని విజయవంతం చేసిన మహిళలందరికీ అదేవిధంగా వైసీపీ కార్యకర్తలకు అభిమానులకు పేరుపేరున ఆమె కృతజ్ఞతలు తెలిపారు.



# పెద్దల యందు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి

**ఏలూరు జూన్ 5 పెన్ పవర్:**

పెద్దల యందు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని పూడి రవికుమార్ ఉపదేశించారు పెదపాడు శాఖా గ్రంధాలయం నందు ఉచిత వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రిసోర్స్ పర్సన్ పూడి రవికుమార్ "మంచి నడవడిక-మాటతీరు"అనే అంశంపై మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లలకు సమాజం పట్ల అవగాహనను పెంచే ఎన్నో ఆసక్తికర విషయాలు తెలియజేసినారు."చెడు వినవద్దు, చెడు చూడవద్దు, చెడు మాట్లాడవద్దు" అని పెద్దల యందు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలి,దానగుణం కలిగి ఉండాలి,చదువుల యందు పరీక్షలలో కాపీలు రాయకూడదు,చెట్లను పెంచాలి, సెల్ ఫోన్ కన్నా పుస్తకాలే మిన్న అని చదువులతో పాటు ఆటపాటలు అవసరం, చేతనైన సహాయం చేయడం



నేర్చుకోవాలి, అబద్ధాలు ఆడకూడదు, దొరికిన వస్తువులు తిరిగి ఇవ్వడం నేర్చుకోవాలి, తల్లిదండ్రులను శత్రువులుగా చూడకుండా వారితో ప్రేమగా మెలగాలి, ఎక్కడికి వెళ్లినా మర్యాదగా నిశ్శబ్దంగా ఉండాలి. గ్రంథాలయాలకు వచ్చే దేశ నాయకులు,నాలెడ్జ్ ను పెంచే పుస్తకాలను చదువుకోవాలని, మన నడవడిక మాట తీరు మార్చుకుని పెద్దల యందు గౌరవభావంతో మెలగాలని,అని హితవు పలికారు. అనంతరం వేదుల చినవేంకటచయనులు రచించిన," మాలోకం కథలు" పుస్తకం నుండి "చలాకీ పిల్లి"అనే నీతి కథను విద్యార్థులచే చదివించడం,కథలు చెప్పించడం,పుస్తక సమీక్ష చేయించడం జరిగినది. తరువాత విద్యార్థిని విద్యార్థులకు రిసోర్స్ పర్సన్ పూడి రవికుమార్,అట్లూరి సతీష్ కుమార్,కుమారి నీలాద్రి నాగ పావని"స్వర్ణ ఆంధ్ర -2047"అనే అంశంపై "క్విజ్" పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 23 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిక్షణా తరగతులను గ్రంథాలయ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించినవివిధ పోటీలలో విజేతలకు ఈనెల ఆరవ తేదీన బహుమతి ప్రధానం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాల్గొనిన విద్యార్థిని విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు.

## కాకినాడ జీజీహెచ్‌లో అట్టహాసంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**కాకినాడ.పెన్ పవర్ జూన్ 5 :**

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా కాకినాడ ప్రభుత్వ సర్వజన సామాన్య ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి సారథ్యంలో పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది, ఉద్యోగులు సమూహంగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లావణ్య కుమారి మాట్లాడుతూ "పర్యావరణ పరిరక్షణతోనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యవంతమైన సమాజం సాధ్యం అవుతుందని. మన ప్రస్తుత చర్యలే రేపటి సమాజ ఆకృతి నిర్ణయిస్తాయి" అంటూ సందేశాత్మకంగా పిలుపునిచ్చారు. సమాజ హితం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్లో పర్యావరణం పట్ల అవగాహన పెంచడంలో ముఖ్యపాత్ర వహించనుందని తెలిపారు. "ఒక మొక్క ఒక శ్వాస" అనే నినాదంతో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు పాత్ర పోషించేందుకు ఆసుపత్రి సిబ్బంది కృషి చేయడం అభినందనీయని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు, నర్సులు, పేషెంట్‌లు కూడా మొక్కలు నాటడంలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరిది బాధ్యత...పచ్చదనమే ప్రాణవాయువు - భవిష్యత్తు తరానికి మన ప్రణామం అని ప్రమాణం చే యించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటేండెంట్లు డాక్టర్ ఎమ్. పి. ఆర్ విఠల్, డాక్టర్ శ్రీనివాసన్, అడ్మిన్ స్ట్రేటర్,డిప్యూటీ కలెక్టర్ ఎన్. శ్రీధర్,సి.ఎస్.ఆర్.ఎమ్.వో డాక్టర్ ఎన్. రాజకుమారి,డిప్యూటీ సిఎస్.ఆర్.ఎమ్.వో డాక్టర్ వి.వర ప్రసాద్,హాస్పిటల్ అడ్మిన్ స్ట్రేషన్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ యమున,ఏ.ఆర్.ఎమ్.వో డాక్టర్ వై.లావణ్య, గ్రేడ్-1 నర్సింగ్ సూపరింటేండెంట్ ఎన్.సంధ్యా రాణి, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఎన్ జి జి వో ప్రధాన కార్యదర్శి పేపకాయల వెంకట కృష్ణ, జిజిహెచ్ ఎంప్లాయిస్ జెఏసి చైర్మన్ పాలపర్తి మూర్తి బాబు, నర్సింగ్ కాలేజ్ ప్యాకల్టీ గంగా భవాని,హెల్త్ ఇన్ స్పెక్టర్ సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధికారుల ఆదేశాలు బేఖాతరు

### వంగలపూడి నుంచి యథేచ్ఛగా ట్రాక్టర్లతో ఇసుక తరలింపు

### మండల అధికారులకు అందని ఆదేశాలు

**సీతానగరం, పెన్ పవర్, జూన్ 05:**

జిల్లా అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తూ సీతానగరం మండలంలో ట్రాక్టర్ల ద్వారా సీతానగరం కైలాసగిరి వంగలపూడి ముగ్గళ్ళ ర్యాంపుల నుంచి ఇసుక యధేచ్ఛగా రవాణా చేస్తున్నారు, రెండు రోజుల క్రితం జిల్లా కలెక్టర్ జెసి జూన్ 1 నుంచి అక్టోబర్ 15 వరకు డంపింగ్ యార్డ్ నుంచి మాత్రమే ఇసుక తరలించాలని పత్రిక సమావేశంలో స్పష్టం చేశారు, అయితే దానిని బేఖాతరు చేస్తూ వంగలపూడి ముగ్గుళ్ళ బొబ్బిలంక, తదితర ప్రాంతాలలోని ట్రాక్టర్ల ద్వారా ఇష్టానుసారంగా సమయపాలన లేకుండా ఇసుకను తరలిస్తున్నారు, ఇప్పటివరకు మండలం అధికారులకు ఎటువంటి ఆదేశాలు రాకపోవడంతో వారు చేసేది లేక నిమ్మకున్నారు. రాబోవు రోజుల్లో వర్షాలు కురుస్తాయని అధికారులు ముందస్తు చర్యల్లో భాగంగా స్టాక్ పాయింట్లకు ఇసుక తరలించేందుకు అనుమతులు ఇచ్చారు, అయితే సీతానగరం మండలంలో ఇప్పటివరకు అధికారకంగా వారి అనుమతి ఇవ్వకపోవడంతో స్టాక్ యాడ్ కు ట్రాక్టర్ల వెళ్లకుండా నేరుగా నదిలోకి వెళ్లి ఇసుకను తరలిస్తున్నారు, దీనిపై స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనాల మేరకు డంపింగ్ యార్డు నుంచి మాత్రమే ఇసుక తరలించేలా చూడాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు,



## భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణం అందించవలసిన బాధ్యత

# అందరి పైన ఉంది

### జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 5 :**

భవిష్యత్ తరాలకు మేలు చేకూర్చాలంటే ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ అటవి శాఖ ఆధ్వర్యంలో గురువారం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో వనమహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, కాకినాడ పట్టణ శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, జిల్లా అటవీ శాఖ అధికారి డి రవీంద్రనాథ్ రెడ్డి ఇతర అధికారులు హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఆర్ఎంసి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అనపర్తి మండలం రామవరం జిల్లా పరిషత్ హై స్కూల్ డ్రాయింగ్ టీచర్ మందపల్లి సత్యానందం, పాఠశాల విద్యార్థులు పర్యావరణ పరిరక్షణపై రూపొందించిన వాటర్ పెయింటింగ్ చిత్రాలను తిలకించి డ్రాయింగ్ టీచర్, విద్యార్థులను జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్సీ తదితరులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..జిల్లాలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. కాకినాడను ప్రణాళిక ప్రకారం అభివృద్ధి చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత రోజుల్లో ప్రజలకు పర్యావరణంపై అవగాహన పెంపొందించడం అత్యంత ఆవశ్యకమని అని అయన పేర్కొన్నారు. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా లక్ష ఎభై వేల మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్టు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. 1972 జూన్ 05 నుంచి పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ పట్టణం పెన్షన్ దారులకు ప్యారడైజ్ గా గొప్ప కీర్తి ఉందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలను గమనిస్తే గతంలో ఏమాత్రం అభివృద్ధి లేని నగరాలు పర్యావరణానికి సంబంధించి చిన్న చిన్న మార్పులు చేసుకోవడంతోఇప్పుడు ఆ నగరాలు అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నాయన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా నేటి నుంచి మనం నివసిస్తున్న ప్రదేశాలని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన తెలిపారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ జీ.బిందు మాధవ్ మాట్లాడుతూ పర్యావరణానికి ముప్పుగా మారుతున్న ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని ఆకాంక్షించారు. టెక్నాలజీ జనరేషన్లు మారుతున్న తరుణంలో పరిశుభ్రత, ప్రకృతి పట్ల మనలో మార్పు రావాలని ఆయన కోరారు. మన దైనందిన జీవితాల్లో చిన్న చిన్న అలవాట్లను మాకు చేసుకోవడం ద్వారా పర్యావరణానికి దహనం చేస్తుందని ఆయన తెలిపారు. శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ "ప్రకృతి మీద మనకున్న హక్కుతో పాటు, దానిని పరిరక్షించే బాధ్యత మరింత ఎక్కువ ఉందన్నారు. కేంద్ర,






రాష్ట్ర ప్రభుత్వాలు సమర్థ చర్యల వల్ల పర్యావరణ పరిస్థితులు మెరుగుపడుతున్నాయని ఆమె తెలిపారు. జిల్లా అటవిశాఖ అధికారి డి. రవీంద్రనాద్ రెడ్డి మాట్లాడుతూ, వనవృక్షాలను నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా యూఎన్ఏ ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేయడం అనే నినాదం ఇచ్చిందన్నారు. దీని కనుగుణంగా జిల్లాలో వివిధ శాఖల సమన్వయంతో పనిచేసి ఎక్కువ మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రకృతి సహజ సిద్ధంగా ఏర్పడ్డ మడ అడవులు కారణంగానే కాకినాడ పట్టణం సురక్షితంగా ఉంటుందన్నారు. పర్యావరణం పై ప్రతి ఒక్కరు అవగాహన పెంపొందించుకుని భవిష్యత్ తరాలకు సహజసిద్ధంగా లభ్యమయ్యే ప్రకృతి వనరులను అంది వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన తెలిపారు. రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ. విష్ణ వర్ధన్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణను మానవ జీవన శైలిలో భాగంగా ఉండాలన్నారు. అనంతం అందరి చేత కలెక్టర్.. పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాస్థాయిలో నిర్వహించిన పర్యావరణ పోటీల్లో విజేతలకు జిల్లా కలెక్టర్, ఎస్పీ ఎమ్మెల్సీ చేతుల మీదుగా జ్ఞాపికలు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పిల్లి గోవిందరాజులు నిర్వహించిన పప్పెట్ ప్రదర్శన, వి.ఎస్.వి. రమణమూర్తి నిర్వహించిన ఇంద్రజాల ప్రదర్శనలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఆర్ఎంసీ వైస్ ప్రిన్సిపాల్ డా. ఉమామహేశ్వర రావు, ఐ.ఎమ్.ఎ అధ్యక్షుడు ఎమ్. పవన్ కుమార్, కార్యదర్శి సి. హెచ్. కిరణ్ కుమార్, రెడ్ క్రాస్ కార్యదర్శి శివకుమార్, "ఆల్ ఇజ్ వెల్" సంస్థ అధ్యక్షుడు కీషోర్ కుమార్, అటవిశాఖ అధికారులు ఎస్.ఎస్.ఆర్. వరప్రసాద్, కె. దుర్గారామ ప్రసాద్, సి.శ్రీ దీప్తి, సిబ్బంది నాగార్జున, మహేశ్వర రావు, నేషనల్ గ్రీన్ కోర్ ప్రాంతీయ సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఆర్ఎంసి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని కాపాడుదాం.. భవిష్యత్తును రక్షిద్దాం..

### మండల ఉపాధ్యక్షులు పెన్మెత్స బంగార్రాజు

**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 5**

మండల ప్రజా పరిషత్ కార్యాలయములో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా పర్యావరణాన్ని కాపాడుదాం, భవిష్యత్తును రక్షిద్దాం అనే కార్యక్రమాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో మండల ఉపాధ్యక్షులు పెన్మెత్స బంగార్రాజు, జెడ్.పి.టి.సి. సభ్యులు బోణం సాయిబాబా, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం.వి. రామారావు, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, గ్రామ సర్పంచ్ గెడ్డం సుధా పాల్గొన్నారు అనంతరం మండల ప్రజా పరిషత్ కార్యాలయపు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమములో మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ వాతావరణ, మార్పులు, కాలుష్యం, గ్లోబల్ వార్మింగ్ నుండి భూమిని కాపాడేందుకు, చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడమే సరైన మార్గం అని, చిన్న చర్యలతో పెద్ద మార్పు సాధ్యమవుతుంది అని, మన భూమిని కాపాడే బాధ్యతా ప్రతి ఒక్కరిపై ఉంది అని ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, పచ్చదనాన్ని పెంచాలని కోరారు. ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు బాధ్యులు కావాలని మన భవిష్యత్తే కాదు ముందు తరాల భవిష్యత్ కూడా మన చేతుల్లోనే ఉంది అని తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ నలుమూలలా విరివిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని స్థానిక గ్రామ సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులతో కలిసి ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమములో మండల విద్యాశాఖారి, పి.వి.ప్రసాదరావు, డిప్యూటి ఎంపిడిఓ యు.చంద్ర శేఖర్, మండల పరిషత్ పరిపాలనాధికారి వి.రామ స్వరూప్, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పంచాయితీ కార్యదర్శులు ఆర్.ఎస్.ఎస్.శివ ప్రసాద్, షేక్ షమీర్ వల్లీ, గ్రామ సచివాలయ సచివాలయ సిబ్బంది మరియు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. సిబ్బంది పాల్గొన్నారు.







## మొక్కలు నాటండి, పర్యావరణాన్ని కాపాడండి..

### దేవారం సర్పంచ్ తుర్రం రమాదేవి..

**దేవీపట్నం, పెన్ పవర్, జూన్5:**

మండలంలో దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని,పోతవరం గ్రామంలోని ఉన్న మండల పరిషత్ పాఠశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం కార్యక్రమం దేవారం పంచాయతీ సర్పంచ్ తుర్రం రమాదేవి,ఎంపీటీసీ తుర్రం జగదీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీటీసీ జగదీష్ దొర మాట్లాడుతూ.. నేడు మనం మొక్కలు నాటి భవిష్యత్ తరాలకి ఆక్సిజన్ అందించేందుకు ప్రతి ఒక్కరూ మీ పుట్టినరోజు నాడు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడేందుకు తమ వంతు బాధ్యతగా కృషి చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజర్ కొండలరావు, ఫారెస్ట్ గార్డులు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పండు దొర,ఉపాధ్యాయులు,అంగన్వాడి సిబ్బంది,యువతి,యువకులు పాల్గొన్నారు.



# విద్యా సౌకర్యాల పంపిణీలో రాష్ట్ర ప్రభుత్వం వేగవంతమైన చర్యలు

### పాఠ్యపుస్తకాలు, బెల్ట్‌లు బ్యాగులు సిద్ధం... జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



**కోరుకొండ సీతానగరం పెన్ పవర్, జూన్ 05:**
జిల్లాలో ప్రస్తుత విద్యా సంవత్సరం ప్రారంభం అయ్యే నాటికి అవసరమైన పాఠ్యపుస్తకాలు, స్కూల్ బ్యాగులు, నిఘంటువులు తదితర విద్యా సౌకర్యాల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధం చెయ్యడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కోరుకొండ మండలం కోరుకొండ జెడ్పీ హై స్కూల్ ను సందర్శించి, అక్కడ స్టాక్ చేసిన పుస్తకాలు, కిట్స్ వివరాలు కలెక్టర్ తెలుసుకోవడం జరిగింది. కలెక్టర్ వెంట జిల్లా పాఠశాల విద్యా అధికారి కె వాసు దేవరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి వివరాలు తెలియ చేస్తూ, విద్యార్థులకి స్కూల్స్ ప్రారంభించే నాటికి పుస్తకాలు ఇతర సౌకర్యాలు కల్పించడం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. కోరుకొండ జెడ్పీ హై స్కూల్ లో పాఠ్య పుస్తకాలు, బెల్ట్‌లు - బ్యాగులు కిట్స్ పంపిణి కి సిద్ధం




చెయ్యడం జరిగిందన్నారు. పాఠ్యపుస్తకాల కేటాయింపు 28,935 ( 100%) కంటే అధికంగా సిద్ధం చెయ్యడం జరిగిందన్నారు. విద్యార్థుల వయస్సు, తరగతులను దృష్టిలో పెట్టుకొని బ్యాగులు మూడు పరిమాణాలలో పంపిణీ చేస్తున్నామన్నారు. చిన్న పరిమాణం బ్యాగులు: 868 , మధ్యస్థ పరిమాణం: 1511 , పెద్ద పరిమాణం: 3610 పూర్తిగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులు 419 పంపిణీ కి సిద్ధం చెయ్యడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి విద్యార్థులందరికీ సమగ్ర విద్యా ఉపకరణాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కోరుకొండ మండలం లో బాలికలు (1 నుండి 5వ తరగతి): 1030 , బాలురు (1 నుండి 5వ తరగతి): 953 , ఆరు నుండి 8వ తరగతి: 993 , తొమ్మిది నుండి 10వ తరగతి: 744 మంది మొత్తం 3720 మంది విద్యార్థులు ఉన్నట్లు డి ఈ వో కే వాసుదేవరావు తెలిపారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### వ్యవసాయ కార్మిక సంఘం



**టి నరసాపురం,పెన్ పవర్, జూన్ 5:**
మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకంలో పొందు పరచిన అంశాలు అమలు చేయడంలో కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎంయు) టి నరసాపురం మండల కార్యదర్శి తాడిగడప జయరాజు విమర్శించారు. రాజు పోతే పల్లి పంచాయతీలో పనిచేస్తున్న ఉపాధి కూలీల సమస్యలను గురువారం అడిగి తెలుసు కున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకంకు నిధులు తగ్గించి పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలుచేస్తున్నాయనివిమర్శించారు. ఉపాధి కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఉపాధి కార్మికుడికి సంవత్సరానికి 200 రోజులు పని దినాలు కల్పించి,రోజుకి రూ 700/- కనీస కూలీ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎండలో పనిచేస్తున్న కార్మికులకు టెంట్లు ఏర్పాటు చేసి,త్రాగునీరు, మజ్జిగ తో పాటు మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలి అన్నారు. జాబ్ కార్డు కలిగివుండి ఉపాధి కల్పించని కూలీలకు సంవత్సరానికి12వేలుఉపాధిభృతి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళా కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# శివాలయాన్ని నిర్మించి తీరుతాం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,జూన్5:**
శివాలయాన్ని ఎన్ని ఆటంకాలు వచ్చినా నిర్మించి తీరుతామని ప్రత్తిపాడు శివాలయం కమిటీ అధ్యక్షుడు వీర్ల కృష్ణ స్పష్టం చేశారు. గ్రామంలో లక్షల రూపాయలు భక్తులు విరాళంతో నిర్మిస్తున్న శివాలయాన్ని అధికారులు అడ్డుకోవడాన్ని ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షుడు కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిర్మాణాన్ని అడ్డుకునేందుకు పంచాయతీ అధికారులు



సిద్ధమవుతున్నారని తెలిపారు. దీనిపై గురువారం ప్రత్తిపాడు ఆలయం వద్ద తీవ్ర ఆందోళన నిరసన వ్యక్తం చేశారు. పెంట పాడు పోలీసులు ఎటువంటి సంఘటనలు జరగకుండా పర్య వేక్షించారు. గురువారం జరిగిన ఆందోళనలో ప్రత్తిపాడు గ్రామ స్తులు, ఆలయ కమిటీ, పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# కాలుష్య రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

### - ఎంపిపి, తోట రవి





**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 5:**
కాలుష్య రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని కిర్లంపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు తోట రవి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన కిర్లంపూడి కొక్కొండ రామ శేషగిరిరావు పంతులు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్ఎంసి చైర్మన్ ఆళ్ల బాబులు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తోట రవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా తోట రవి మాట్లాడుతూ మనిషి లేకపోయినా మొక్క పెరగగలదని, మొక్కలు లేకపోతే మానవులతో పాటు సకల జీవరాసులు మనుగడ కష్టమన్నారు. దీన్ని గుర్తించి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటడమే కాకుండా, వాటి సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణ, మొక్కలు పెంపకంపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్ద మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తోట గాంధీ, ఎంపిడిఓ బావిశెట్టి హరికృష్ణ, ఎంఈఓ, టి జోసెఫ్, డిప్యూటీ ఎంపీడీఓ, ఎన్ సత్య ప్రసాద్,ఎపిఓ నాయుడు, ఉపాధి హామీ జె ఇ, కుమారి, టెక్నికల్ అసిస్టెంట్ ఉదయ్ కిరణ్, ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది ఆచారి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమణకుమారి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కాంచనమాల, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు, టిడిపి నాయకులు తూము కుమార్, కుర్ల చినబాబు, కాళ్ళ వెంకటేష్,ఆళ్ల శ్రీమన్నారాయణ, దాడి గోవిందు, చదరం శ్రీను,రమణ,తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం రూపు రేఖలు మారుస్తా

### ప్రజలకు అంకితం చేస్తా... ప్రభుత్వ విప్ బొలిశెట్టి హామీ

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 5 :**
తాడేపల్లిగూడెం రూపురేఖలు మార్చి ప్రజలకు అంకితం చేస్తానని స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా వాణిజ్య కేంద్రంగా విరాజిల్లు తున్న తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. దానిలో భాగంగానే వచ్చే సంవత్సర కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రైల్వే శాఖ అధికారుల సహాయ సహకారాలతో తాడేపల్లిగూ డెం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారుస్తానని తెలిపారు. గురువారం సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ ఇంజనీర్ పి.వి రమణారావు, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ ఎస్.శ్రీనివాస్ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, బిజెపి ఇన్చార్జి ఈతకోట తాతాజీ, జెడ్ ఆర్ యు సి సి రవి అగర్వాల్, తాడేపల్లిగూడెం పరిధిలోని వివిధ రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వేయడానికి పర్యవేక్షణ చేశారు. అందులో భాగంగా గురువారం తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్, నవాబుపాలెం,, జువ్వలపాలెం, పాతూరు శివాలయం, రైల్వే అండర్పాస్ బ్రిడ్జి నిర్మించడానికి స్థలాని పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం తాడేపల్లిగూడెం నియోజ కవర్గ అభివృద్ధికి చురుగ్గా పని చేస్తోందని తెలిపారు. అందులో భాగంగా రైల్వే శాఖ అధికారులు విస్తృతంగా పర్యటించి అవసరమైన పరిసరాలను పర్యవేక్షించాలన్నారు. రైల్వే డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్ బృందంతో రైల్వే స్టేషన్ అభివృద్ధి కొరకు పర్యవేక్షించడం శుభా పరిణామని తెలిపారు. రోడ్ అండర్ బ్రిడ్జిలు, రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణాలకు అనువైన స్థలాలను పరిశీలించి ప్రజలు వారి అవసరాలను గుర్తించి నియోజకవర్గ రైల్వే స్టేషన్ అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు.



తాడేపల్లిగూ డెం రైల్వే స్టేషన్ అభివృద్ధికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ సహకారంతో తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.23 కోట్లు, గూడ్స్ షెడ్లకు రూ.8 కోట్లు మంజూరు కాగా, ఎల్ సి నెంబర్. 374, 378, 379 వద్ద బ్రిడ్జిల నిర్మాణానికి అనుమతులభించాయి. జువ్వలపాలెం వద్ద రూ.110 కోట్లతో మూడో బ్రిడ్జిని నిర్మిస్తున్నామన్నారు. రూ.300 కోట్ల విలువైన రైల్వే అభివృద్ధి పనులకు మంజూరు లభించిందని తెలిపారు. భూసేకరణ సమయంలో ప్రజలకు అనుకూలం గా, రైతులు ఇబ్బందులు పడకుండా భూములు సేకరించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. సౌత్ సెంట్రల్ రైల్వే డిప్యూటీ ఇంజనీర్ పి.వి రమణారావు మాట్లాడుతూ చిత్తశు ద్ధి నిబద్ధత కలిగిన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పట్టుదలగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని, ఆయన చూపిన చొరవ తనను ముగ్దుల్ని చేసిందని ఆయన పట్టుదలకు తమ వంతు పూర్తి సహకారం అందిస్తా మని ఆయన అన్నారు. ప్రస్తుతం తాడేపల్లిగూడెం లోని నిర్మిస్తున్న 12 మీటర్లు ఎఫ్ఓబి విజయవాడ డివిజన్ లో మొదటిద న్నారు. ప్రభుత్వ సహాయ సహకారాలతో ప్రస్తుతం 16 స్టేషన్లలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, అడపా ప్రసాద్, పుల్లా బాబి, ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, సర్వేయర్ రామకృష్ణ, ఇరిగేషన్ డి ఈ, ఇరిగేషన్, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఊపిరి పీల్చాలంటే విధిగా ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

### -సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర

**కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 5:**
ఊపిరి పీల్చాలంటే విధిగా అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మన ఇంటి వద్దనే ఇంటిపంట ద్వారా ఆకుకూరలు, కూరగాయలు పండించడం వల్ల ఆనందం, ఆరోగ్యం, ఆర్థికాభివృద్ధి జరుగుతుందని ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని తమ ఇంటి వద్ద నిర్వహిస్తున్న ఇంటిపంట,వర్మి కంపోస్ట్ విధానాలను స్వయంగా చూపిస్తూ వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి రోజుకి 20 వేల నుండి 22 వేల సార్లు ఊపిరి తీసుకుని వదులుతామని మనం తీసుకునే గాలిలో ప్రాణవాయువైన ఆక్సిజన్ ని మొక్కలు ఇస్తాయని,మనం విడుదల చేసే కార్బన్ డయాక్సైడ్ మొక్కలు తీసుకుంటాయన్నారు. మనిషి లేకపోయినా మొక్క



పెరగగలదని, మొక్క లేకపోతే మానవులతోపాటు సకల జీవరాసులకు మనుగడ ఉండదని సూర్యచంద్ర స్పష్టం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం రోజున వనమహోత్సవం పేరుతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఈ ఒక్క రోజులో కోటి మొక్కలు నాటాలని పిలుపునివ్వడం శుభపరిణామం అన్నారు. నాటిన ప్రతి మొక్క వృక్షం అయ్యేవరకు సంరక్షించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నాటిన ప్రతి మొక్కకు ఒక కోడ్ నెంబర్ ఇచ్చే విధంగా ప్రతి మూడు నెలలకు ఆ మొక్క స్టేజ్ ఫోటో తో సహా ప్రభుత్వానికి నివేదించే విధంగా ఏర్పాటు చేసినట్లయితే వేల కోట్ల రూపాయలు ఆదాయం ప్రభుత్వం సృష్టించవచ్చని ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలన్నారు. హరితాంధ్రప్రదేశ్ సాధన అందరి బాధ్యతగా భావించాలని పాటంశెట్టి సూర్యచంద్ర ఈ సందర్భంగా కోరారు.

# జోడాల చొరవతో వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

**తాళ్ళపూడి, పెన్ పవర్, జూన్ 5:**
ధర్మవరం గ్రామంలో పల్లి కనకదుర్గ మహాలక్ష్మి రక్త హీనత, పిట్స్ వ్యాధితో బాధపడుతూ 2 నెలల పాపతో హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఆమె పరిస్థితి తెలుసుకొని ఏఎస్ఓ జోడాల వెంకట్, మరొక సోషల్ సర్వీస్ సభ్యుడు కలిసి 100 నుండి 1000 రూపాయల వరకు ఉద్యోగులు, స్నేహితులు, బంధువులు సహాయం అందించారని వెంకట్ అన్నారు. తాళ్లపూడి మండలం లోని అంగన్వాడీ టీచర్స్, వర్కర్స్ 6000 రూపాయలు, చల్లా వెంకట్రావు, నిరంజన్, డా.అన్నపూర్ణ, గుప్తా, ఆశావల్లి, నూనావతు శ్రీనివాస్ ఇలా అందరూ తమ వంతు సాయం అందించారని చెప్పారు. మొత్తం 21,400 రూపాయలు



మహాలక్ష్మి అందించారు. సాయం చేసిన వారందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జోడాల తెలియజేశారు. అంగన్వాడీ టీచర్ జ్యోతి మాట్లాడుతూ ఏ.ఎస్.ఓ వెంకట్ చేసే మంచి పనులలో మేము కూడా చిన్న సహాయాలు చేస్తున్నమని, వారు అభినందనీయులు అన్నారు. ఈ అమ్మాయికి వివిధ రకాల ఇబ్బందులు రావడం బాధాకరం అని, మంచి పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో
# మొక్కలను నాటిన నాయకులు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం..

రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు: నంబూరి రాంబాబు



**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 5**

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా ర్యాలి గ్రామం లో ఉన్న రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానం లో మొక్కలను నాటారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాలతో గ్రామపంచాయతీ సెక్రటరీ కె ఎస్ ఆర్ కృష్ణమాచార్యులు, సర్పంచ్ కొడమంచి లక్ష్మి అధ్యక్షతన వన మహోత్సవం (ఏక్ పాడ్ మా కి నామ్ 2.0) కార్యక్రమాన్ని గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పాఠశాల





ప్రధానోపాధ్యాయులు నంబూరి సూరిబాబు, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు పెండెం వెంకన్న మొక్కలను నాటారు. అనంతరం సచివాలయం సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, కూటమి నాయకులు తల ఒక మొక్క నాటి వాటికీ నీళ్లు పోశారు. మొక్కలను నాటడమే కాదు వాటిని పరిరక్షించుకుంటే చెట్టు పెద్దయిన తర్వాత పర్యావరణాన్ని పరిరక్షిస్తుందని నాయకులు అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటే మొక్కలు నాటాలని మొక్కల ద్వారా మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని,పాఠశాలలో చదివే విద్యార్థులుతొ ఒక మొక్కను నాటేలా వాటిని పరిరక్షించుకునేలా చర్యలు తీసుకుంటానని ఆయన అన్నారు. అనంతరం నాయకులు సచివాలయం సిబ్బందితో పంచాయతీ కార్యదర్శి కె ఎస్ ఆర్ కృష్ణమాచార్యులు పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మెర్ల నాగేశ్వరరావు, గార్లపాటి గోపి, బీసీ నాయకులు గుడేల నాగేంద్ర గౌడ, ఎస్సీ సెల్ అధ్యక్షులు పాలింగి రవిచంద్ర, మెర్ల నాగేశ్వరరావు, టిడిపి,జనసేన బిజెపి నాయకులు, అంగన్వాడి టీచర్లు, సచివాలయం సిబ్బంది, ఎంజిఎన్ఆర్జిఎస్ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళలకు ఆర్థిక స్వావలంబనకు ప్రభుత్వం కృషి

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 5 :**

మహిళలకు ఆర్థిక స్వావలంబన, సాధికారితకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని పెద్దాపురం ఎంపీడీవో డి.శ్రీలలిత అన్నారు. మండల పరిధిలోని దివిలి గ్రామంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని గురువారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పించడం ద్వారా ఆర్థిక భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. శిక్షణ



పొందిన తర్వాత జీవనోపాధి కోసం ఎలాంటి ప్రణాళికలు రూపొందించుకున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం దివిలి, చంద్రమాంపల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాల్లో ఎంపీడీవో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీఓ కార్యాలయంలో
# పర్యావరణ దినోత్సవ వేడుకలు

### మంత్రి తండ్రి వాసం శెట్టి సత్యం ప్రారంభించిన మొక్కల నాటింపు కార్యక్రమం

### ఎంపీపీ, కూటమి నేతలు సర్పంచ్‌లు హాజరు





**కాజులూరు, పెన్ పవర్,జూన్ 5:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కాజులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం, మండల పరిషత్ అధ్యక్షురాలు మాత భారతి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మన భవిష్యత్ తరాల ఆరోగ్య భద్రతకు మూలస్తంభం అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి,ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి" అని సూచించారు. గ్రామాల అభివృద్ధి కంటే ముందుగా పర్యావరణం పరిరక్షించాలన్న సంకల్పం ప్రతి గ్రామస్థులలో ఉండాలన్నారు. ఈ సందర్భంగా బంధనపూడి, కోలంక, ఆర్యవటం, ఒంటితాడి తదితర గ్రామాల్లో కూడా స్థానిక సర్పంచుల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా మండల అభివృద్ధి అధికారి జె.రాంబాబు పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించి, ప్రజల్లో అవగాహన కల్పించారు.

పర్యావరణ పరిరక్షణలో అందరూ బాధ్యతతో నడుచుకోవాలని ఎంపీడీవో రాంబాబు సూచించారు. కార్యక్రమంలో యాళ్ళ కృష్ణారావు, అన్యం రాము, చవ్వాకుల డాక్టర్ బాబు,వల్లు అర్జున్,దడాల నాగార్జున, సర్పంచ్‌లు దేగల తిరుమల వేణి, కార్యదర్శి ఎం.శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ వీరబాబు,జనసేనా నాయకురాలు సలాది పుష్ప,వనుం సూర్యావతి, జెడ్పీ టీసీ సుబ్బా రావు,కె.సూరిబాబు, గుబ్బల మౌనిక,పి.మహాలక్ష్మి,గుబ్బల నాగరాజు, మండల విద్యాధికారి డి.డేవిడ్, ఏపీవోబి.వెంకట లక్ష్మి,ఉపాధిహామీ సిబ్బంది,కాజులూరు గ్రామ సచివాలయ సిబ్బంది, సర్పంచ్ దండంగి సరోజ, కార్యదర్శి ఈశ్వరి,ప్రజా ప్రతి నిధులు, గ్రామస్తులు సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ జీవజాతి మనుగడకు
# జీవనాధారం చెట్టు

-ప్రాణవాయువు సంజీవిని కాపాడవలసిన బాధ్యత మనపై ఉంది

-నూతన వధూవరులతో మొక్కలను నాటించిన డిఎఫ్ భవిత

**కూనవరం, పెన్ పవర్, జూన్5 :**

ప్రపంచ జీవజాతి మునగడకు జీవనాధారం చెట్టు. ఈ జీవజాతి కి ప్రాణవాయువును అందించే సంజీవి ని కాపాడవలసిన బాధ్యత మనపై ఉన్నదని ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా డిఎఫ్ భవిత,సబ్ డిఎఫ్ కెవిఎస్ రాఘవరావు అన్నారు. మండలంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఫారెస్ట్ రేంజర్ కరుణాకర్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. పీల్చే గాలి,తాగే నీరు, తినే తిండి,ఉండే ఇల్లు,పెరిగే మొక్కలు,తిరిగే జంతువులు మొదలగు కలిపి చుట్టూ ఉన్న పరిసరాల వ్యవస్థే పరిహావరణం. పర్యావరణం అనే పదం 'ఎన్విరాన్'అనే ఫ్రెంచ్ పదం నుంచి పుట్టింది. మానవ ప్రమేయం లేకుండా





భూమిపై ఉండే సమస్త జీవుల అనుకూల ప్రభావాల కారణంగా ఏర్పడిందే సహజ సిద్ధి పర్యావరణమని అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా నూతన దంపతుల చేత బిఎఫ్ భవిత మొక్కలను నాటించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి నందు డాక్టర్ సూపర్డెంట్ మహేష్ ఆధ్వర్యంలో మొక్కలను నాటారు. వన మహోత్సవాన్ని మండలంలోని ప్రజా ప్రతినిధులు జడ్పిటిసి గుజ్జా విజయ,స్థానిక సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ, టిడిపి ప్రెసిడెంట్ బారపాటి ప్రకాష్,గడ్డిపాటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# నవోదయలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం





**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 5:**

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయాలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి విద్యార్థులకు వివరించారు. పర్యావరణాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షిస్తేనే మానవజాతికి మనుగడ సాధ్యమవుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రతీ ఒక్కరూ కలిసి రావాలని ప్లాస్టిక్ భూతాలు అంతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. భూమి మీద ఉన్న ప్రతీ జీవకోటికి ప్రాణధారం చెట్లు అని అలాంటిది మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరి పైన ఉందని, వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలంటే పర్యావరణ పరిరక్షణలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో 18వ ఆంధ్ర బెటాలియన్ అసోసియేట్ ఎన్సీసీ ఆఫీసర్ లెఫ్టినెంట్ సత్యనారాయణ, థర్డ్ ఆంధ్ర బెటాలియన్ కి చెందిన కేర్ మేకర్స్ బి. శర్వాణి, పి. అనురాధ, ప్రిన్సిపాల్ బి. సీతాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి హరితాంధ్ర ప్రదేశ్ సాధిద్దాం

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 5:**

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి హరితాంధ్రప్రదేశ్ సాధిద్దామని ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటిన నాడు హరిత ఆంధ్ర ప్రదేశ్ సుసాధ్యం అవుతుందని తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా తాడేపల్లిగూడెం, పెంటపాడు, తాడేపల్లిగూడెం రూరల్ లోని వివిధ గ్రామాల్లో మొక్కలు నాటారు. పంచాయతీ పరిధిలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రభుత్వ స్థలాల్లో సర్పంచులు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు మొక్కలు నాటారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భవిష్యత్తు తరాల వారికి స్వచ్ఛ వాయు వును అందించాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని వినతి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, జూన్ 5:**
విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ఆర్డీవో కార్యాలయంలో గురువారం వినతిపత్రం సమర్పించారు.తాడేపల్లిగూడెం పట్టణంలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలు అమ్ముతున్నారని తెలిపారు . ముందస్తు అడ్మిషన్స్ నిర్వహిస్తున్నారని చెప్పారు . దీనిని అదుపు చేయాలని కోరారు . ప్రభుత్వ విద్యా హక్కు చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు పతివాడ నాగేంద్రబాబు మాట్లాడుతూ విద్యా హక్కు చట్టం ప్రకారం విద్యాసంస్థల్లో పుస్తకాలు అమ్మడం నిషేధమని, జూన్ 12 వ తేదీ వరకు పాఠశాలలు నిర్వహించ వద్దని తెలియజేసినా తాడేపల్లిగూడెం పట్టణంలో ఉన్న శశి,శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం విద్యా సంస్థలు ఆ నిబంధనలను గాలికి వదిలేసి పాఠశాలలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. వేలాది రూపాయలకు పుస్తకాలు అమ్ముతున్నాయని దీనిని వెంటనే అరికట్టాలని లేకపోతే పేద, మధ్య తరగతి విద్యార్థులు ఈ కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి గురవుతారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు కె.రోహిత్ కె.గోవిందు న్. సాయి తదితర నాయకులు పాల్గొన్నారు.

# మానవ మనుగడకు చెట్లే ఆధారం

## ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం - పర్యావరణాన్ని కాపాడుదాం



**కె గంగవరం పెన్ పవర్ జూన్ 5:**
మానవుని మనుగడకు చెట్లే ఆధారమని, పర్యావరణ పరిరక్షణకు పెను ప్రమాదంగా మారిన ప్లాస్టిక్ ను నియంత్రించి, పర్యావరణాన్ని పరిరక్షించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపుని చ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామచంద్రపురం మండలంలోని ఆదివారపుపేట గురుకుల పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని, ప్రపంచ పర్యావరణ దినోత్సావాన్ని పురస్కరించుకుని వన సంరక్షణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఒక్కరోజే రికార్డు స్థాయిలో కోటి మొక్కలు నాటనున్నాట్టు తెలిపారు. వనమహోత్సవంలో ప్రతిఒక్కరం భాగస్వాములమై మన పర్యావరణాన్ని మనమే కాపాడుకుందాం అని పిలుపు నిచ్చారు. మరల్ని భరిస్తున్న దరిత్రికి మొక్కలను నాటడమే మనమిచ్చే బహుమతి అని అన్నారు.చెట్లను కాపాడి వాటిని పరిరక్షిస్తామంటూ అధికారులతో ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డీవో అఖిల, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఫారెస్ట్ అధికారి ఎం వి వి ప్రసాద్ లు మాట్లాడుతూ మొక్కల పెంపకం, వన సంరక్షణ ఒక్కరోజు కార్యక్రమం కాదని ప్రతినిత్యం చేయాల్సిన కార్యక్రమం అన్నారు. అడవులను పరిరక్షించుకుంటే అదే మన ప్రాణానికి జీవనాధారం ఇస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రేంజ్ ఆఫీసర్ లు జి ఈశ్వరరావు, డి ఎస్ ఎన్ మూర్తి,ఎఫ్ ఎస్ ఓ నాగ సత్యనారాయణ,ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు యోగేంద్ర,దుర్గాప్రసాద్,ఎంపీడీవో పద్మజ్యోతి,ద్రాక్షారామం సర్పంచి కొత్తపల్లి అరుణ,పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ వన సంరక్షణ దినోత్సవం

## -ప్రభుత్వ అధికారులు మండల నాయకులు






**వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.5**
మండలంలోని రేఖపల్లి,వి.ఆర్.పురం తదితర గ్రామాలో ఉన్న అటవీశాఖ,తహసీల్దార్,కార్యాలయాల వద్ద పంచాయితీ గ్రామ సచివాలయాల ప్రాంగణంలో ప్రభుత్వ అధికారులు మండల నాయకులు గురువారం మ్నొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి,ప్రపంచ వన సంరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ మన భూమి అందమైన పర్యావరణ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,అన్నారు.అనంతరం మాజీ జడ్పిటిసి ఎం.రామారావు మాట్లాడుతూ పర్యావరణ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని,వర్షాలు సమృద్ధిగా పడి పంటలు బాగా పండాలంటే పర్యావరణ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రంగారెడ్డి,మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు,ఎం. చంద్రశేఖర్,ముత్యాల సిద్ధు,అది,రేఖపల్లి సర్పంచ్ సరోజిని,మండల ఎం.డి.ఓ,ఎన్.ఆర్.జి.ఎస్.సిబ్బంది. వెలుగు సిబ్బంది.జనసేన మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,బాగుల అంజన్ రావు,బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల రాంబాబు,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుకోవాలి

## ఎమ్మెల్యే పితాని



**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-05:**
ప్రకృతి మనందరి ఆస్తి అని, దానిని కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై పై ఉందని ఆచంట శాసనసభ్యుల పితాని సత్యనారాయణ అన్నారు.గురువారం పెనుగొండ, ఆచంటలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కల నాట్ట్లే కార్యక్రమాన్ని పితాని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అడవులను కాపాడడం, నీటి వనరులను సంరక్షించడం మన కర్తవ్యం అని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వము భారీగా కార్యక్రమాలను చేపడుతోందన్నారు. మొక్కలు వల్ల స్వచ్ఛతతో కూడిన పరిసరాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయన్నారు. అందుకే స్వచ్ఛ భారత్ లో భాగంగా, 'స్వచ్ఛాంధ్ర'గా ముందుకు సాగుతున్నాం అన్నారు. చెత్తను శుద్ధ ఇంధనంగా మలుచుతూ ప్రకృతిని సంరక్షిస్తున్నాం అన్నారు. ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవం థీమ్ ౦ ప్లాస్టిక్ కాలుష్య నిర్మూలన అని, ఇది మనందరి బాధ్యత అని అన్నారు.


కొవ్వూరి సింధు భవిత 582/600

# వివేకానంద విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-05:**
మండలంలోని మార్టేరు వివేకానంద పాఠశాల పది విజేతలకు ప్రతిభ అవార్డులు లభించాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఈ ప్రతిభా పురస్కారాలు చెల్లబోయిన ప్రణీత, కొవ్వూరి సింధు భవితకు దక్కినట్లు పాఠశాల డైరెక్టర్ గుడిమెట్ల రామారెడ్డి గురువారం తెలిపారు. వీరికి స్కూల్ అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

# మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణకు యోగా ఎంతగానో ఉపయోగపడుతుంది

## ఎస్పీ జి.బిందు మాధవ్

### 400 మంది పోలీసు సిబ్బంది, అధికారులతో కలసి యోగాభ్యాసం

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 5 :**
అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21వ తేది ని పురస్కరించుకుని, గురువారం ఉదయం కాకినాడ జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో సామూహిక యోగ అభ్యాసంలో 400 మంది పోలీస్ సిబ్బంది,అధికారులతో కాకినాడ జిల్లా ఎస్పీ పాల్గొని, 400 మందితో కలిసి యోగా చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "యోగాంధ్ర" వేడుకలలో భాగంగా ఈ కార్యక్రమం జరుగుతుందని, యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మానసిక ప్రశాంతత, ఒత్తిడి నియంత్రణకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.పోలీసులు నిరంతరం బందోబస్తు , ట్రాఫిక్ డ్యూటీల నిర్వహించడంలో ఎక్కువ సమయం నిలబడి ఉండుటవలన నడుముకి సంబంధించిన సమస్యలు, ఊపిరితిత్తులు సమస్యలు, మానసికమైన ఒత్తిళ్లకు గురవుతారని, వాటిని ఎదుర్కొనుటకు యోగ యొక్క మంచి సాధన అని, ఇది నిరంతరం కొనసాగించాలని కోరారు. యోగా డే జూన్ 21న, విశాఖపట్నంలో జరుగు కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని, గిన్నిస్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పాలని, ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క సంకల్పమని, ఈ కార్యక్రమంలో ప్రజలు, యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన ఎం జె వి భాస్కరరావు, అదనపు ఎస్పి ఏఆర్, ఎస్. శ్రీనివాసరావు, ఎస్డిపిఓ కాకినాడ మనీష్ దేవరాజ్ పాటిల్, అడ్మిన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నరసింహ మూర్తి, ఏ.ఆర్, ఎస్పీఎఫ్ సిబ్బంది, క్యూఆర్టి బృందాలు, హోంగార్డులు, కాకినాడ పట్టణ పరిధిలో పోలీస్ స్టేషన్ల నుండి అధికారులు సిబ్బంది పాల్గొని యోగ అభ్యాసం చేశారు.



# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**పెనుమంట్ర,పెన్ పవర్,జూన్-05:**
పెనుమంట్ర మండలం నెగ్గిపూడి గ్రామపంచాయతీ ఆవరణలో ప్రపంచ పర్యావరణం దినోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎన్ డి ఏ కూటమి నాయకులు ప్రపంచ పర్యావరణ దినోత్సవం గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కట్ట బాలాజీ వన కుమార్, ప్రసాద్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, కడలి వెంకటేశ్వరరావు, కడలి శీను, బొక్క వెంకటరమణ, ఎన్ ఆర్ జీఎస్ ఉద్యోగి ఎస్ విజయలక్ష్మి అంగన్వాడి టీచర్స్, పంచాయతీ సెక్రెటరీ, సర్పంచ్ ధనలక్ష్మి, శరత్, శ్రీరామ రెడ్డి మొన్నగు నాయకులు అందరూ పాల్గొన్నారు.

# మార్టేరు గ్రంథాలయంలో అవగాహన కార్యక్రమం

## స్పోకెన్ ఇంగ్లీష్ పై శిక్షణ



**పెనుమంట్ర,పెన్ పవర్,జూన్-05:**
మండలంలోని మార్టేరు శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయురాలు పి. సువర్ణ గౌరి పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్, ఇంగ్లీష్ స్టోరీస్ చెప్పడం జరిగిందని గ్రంథ పాలకుడు పిటిఎస్ కుమార్ గురువారం తెలిపారు. సదవడం అంటే మాకెంతో ఇష్టం కార్యక్రమంలో భాగంగా పిల్లలు చేత కథలు బుక్స్, మరియు జి.కె. బుక్స్ చదివించడం జరిగిందన్నారు. పిల్లల చేత యోగ కూడ చేయించడం జరిగిందన్నారు ఈ వేసవి విజ్ఞాన శిబిరంలో సి.హెచ్. జ్యోత్న అంజనా దేవి శ్రీ, సి హెచ్. ఆనంది,యమ్.డి. కలిమ్, కె.ఝూన్సీ, కె. తరుణ్ కూమార్, కె. శ్రావ్య, బి. ఆద్విత్ కృష్ణ, పి. పవన్, డి. రాజు తదితర పిల్లల పాల్గొన్నట్లు తెలిపారు.

## ఊపు ఎక్కడా....

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలు జరిగి ఫలితాలు వచ్చి ఏడాది గడుస్తుంది. అయితే ఈ ఏడాదిలో వైసీపీ పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గత ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కూడా వైసీపీకి లభించలేదు. 175 నియోజకవర్గాలకు గాను కేవలం పదకొండు స్థానాలు మాత్రమే వైసీపీకి వచ్చాయి. ఇక కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏర్పాటయిన శాసనసభ సమావేశాలకు కూడా వైసీపీ ఎమ్మెల్యేలు హాజరు కావడం లేదు. దీంతో ప్రజాసమస్యలను శాసనసభలో ప్రస్తావించేవారు లేదు. తనకు ప్రతిపక్ష హోదా ఇస్తేనే వస్తానని జగన్ పట్టుబట్టడం కూడా ప్రజల్లో ఒకరకమైన వ్యతిరేక భావన ఏర్పడింది. ప్రతిపక్ష హోదా ఇస్తేనే వెళతామని అనడం సరికాదన్న కామెంట్స్ బాగానే వినిపిస్తున్నాయి,శాసనసభలో వైసీపీ వాయిస్ లేకుండా పోయింది. ఇది జగన్ పార్టీకి మైనస్ అని చెప్పాలి. అదేసమయంలో జగన్ ఏడాది నుంచి బెంగళూరు నుంచి విజయవాడ కు ట్రిప్పులు వేస్తున్నారు. నెలలో కొన్ని రోజులు మాత్రమే నేతలకు అందుబాటులో ఉంటున్నారు. స్థానిక సంస్థలను కూటమి ప్రభుత్వం కైవసం చేసుకోవడంతో ఆయన తరచూ లోకల్ లీడర్లతో భేటీ అవుతున్నారు. మళ్లీ వచ్చేది వైసీపీ ప్రభుత్వమేనన్న నమ్మకాన్ని కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. అయినా స్థానిక సంస్థలన్నీ కూటమి పరమయిపోయాయి. ఇక ఉగాది నుంచి జిల్లాల పర్యటనలు చేస్తానని ప్రకటించిన వైఎస్ జగన్ ఎప్పటికప్పుడు తన పర్యటనను వాయిదావేసుకుంటూ వెళుతున్నారు. ఏడాది కూటమి ప్రభుత్వంలో తమ వారిపై నమోదవుతున్న కేసుల విషయంలోనే జగన్ కొంత పట్టించుకుంటున్నారు. ఏడాది నుంచి నియోజకవర్గాల ఇన్ ఛార్జులతో సమావేశం కాలేదు. అలాగే వారి సమస్యలను అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. చివరకు తన సొంత జిల్లా కడపలోనూ నేతలతో ఆయన సమావేశమవ్వడం తక్కువేనని అంటున్నారు. ఈసారి అధికారంలోకి వస్తే కార్యకర్తలకు ప్రాధాన్యత నిస్తామని చెబుతున్న జగన్ మాత్రం నేతలకు సంబంధించి ఎటువంటి భరోసా ఇవ్వడం లేదు. గత ఎన్నికల్లో ఇష్టారీతిన నియోజకవర్గాలను మార్చేశారు. నేతలకు పట్టున్న నియోజకవర్గాల నుంచి బయటకు పంపారు. ఈ ప్రయోగం విఫలమయిందని తెలిసినా తిరిగి అక్కడ ఇన్ ఛార్జులను నియమించకపోవడంతో ఏడాదిగా ఆ యా ప్రాంతాల్లో క్యాడర్ అయోమయంగా ఉంది.మరొక వైపు అప్పుడప్పుడు ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు చేస్తున్నప్పటికీ, మీడియా సమావేశాలు పెడుతున్నప్పటికీ జగన్ ఇంకా పూర్తి స్థాయిలో జనానికి అందుబాటులోకి రాలేదు. తాడేపల్లి కేంద్ర కార్యాలయానికే అధికారంలో లేనప్పుడు కూడా పరిమితమయ్యారు. రైతుల సమస్యలపై కొంత వెళుతున్నప్పటికీ జగన్ 2019 ఎన్నికలకు ముందు చేసిన తరహాలో దీక్షలు, ధర్నాలు వంటివి చేయకపోవడం పార్టీ క్యాడర్ లో ఇంకా ఊపు తెప్పించలేకపోతుందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. కూటమి ప్రభుత్వాన్ని ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నప్పటికీ అది జనంలోకి బలంగా వెళ్లగలిగేలా మాత్రం ఆయన చర్యలు ఫలితాలు ఇవ్వడం లేదన్నది మాత్రం యదార్థం.ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను సొమ్ము చేసుకోవడంలో కనీసం యాభై శాతం కూడా సక్సెస్ కాలేకపోయినట్లు రాజకీయ విశ్లేషకుల అంచనా.

## వేగంగా కొనసాగుతున్న నకిలీ నెయ్యి కేసు



**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీవారి లడ్డులో వినియోగించే నెయ్యి లో కల్తీ జరిగిందినే కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కి పిఏ గా పని చేసిన అప్పన్నకు సిట్ అధికారులు నోటీసులు ఇచ్చారు. బుధవారం నుంచి మూడు రోజులు పాటు తిరుపతి లోని సిట్ కార్యాలయంలో అప్పన్నను సీట్ అధికారులు ప్రశ్నించనున్నారు. నత్వరలో మాజీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డికి, మాజీ ఈవో ధర్మారెడ్డికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉందని సమాచారం. టీటీడీ మాజీ జేఈవో కి సహ ఇతర అధికారులకు నోటీసులు ఇచ్చి విచారించనున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. 2024 సెప్టెంబర్లో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ఆర్సిపి ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో జంతు కొవ్వు , చేప నూనెతో కూడిన కల్తీ నెయ్యి ఉపయోగించినట్లు ఆరోపించారు. దర్యాప్తు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం ఏర్పాటు చేసింది. అయితే, సిట్ దర్యాప్తుపై పారదర్శకత లేని ఆరోపణలు రావడంతో, సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు సీబీఐ ఆధ్వర్యంలో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేశారు. ఈ బృందంలో సీబీఐ నుంచి ఇద్దరు, ఏపీ ప్రభుత్వం నుంచి ఇద్దరు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒకరు సభ్యులుగా ఉన్నారు.ఈ కేసులో ఇప్పటివరకు 15 మందిని నిందితులుగా పేర్కొనగా, వీరిలో 6 మందిని సిట్ అరెస్టు చేసింది. తమిళనాడులోని ఏఆర్ డెయిరీ, ఉత్తరాఖండ్లోని బోలేబాబా డెయిరీ, యు తిరుపతిలోని వైష్ణవి డెయిరీకి చెందిన వ్యక్తులు అరెస్టు అయ్యారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో తెర వెనుక ఎవరు ఉన్నారన్న దానిపై సిట్ విచాణ జరుపుతోంది. కల్తీ నెయ్యి సరఫరాకు సంబంధించి టెండర్ నిబంధనలను మార్చిన సూత్రధారులపై సిట్ దృష్టి సారించింది. ఏఆర్ డెయిరీకి టెండర్ దక్కేలా వైఎస్ఆర్సిపి హయాంలో టీటీడీ పాలకవర్గంలోని కొంతమంది సభ్యులు, అధికారులు పనిచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.లభించిన ఆధారాలతో %ుణ% మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్నకు సిట్ నోటీసులు జారీ చేసి, ప్రశ్నిస్తున్నారు. అప్పన్నతో పాటు మరో ఆరుగురు టీటీడీ ఉద్యోగులను కూడా ప్రశ్నిస్తున్నారు. ప్రాథమికంగా లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి వాడారని గుర్తించారు. ఈ క్రమంలో అక్రమాలు ఎవరు చేశారు.... అవినీతి ఎలా జరిగింది.. కల్తీ నెయ్యిలో ఏమేమి కల్తీ అయ్యాయన్నది వెల్లడి కావాల్సి ఉంది. ఇవన్నీ వెల్లడి అయితే .. దర్యాప్తు నివేదికను సీబీఐ సుప్రీంకోర్టుకు సమర్పించే అవకాశం ఉంది.

## తెలుగు రాష్ట్రాల్లో హర్యానా గ్యాంగ్ కలకలం

**హైదరాబాద్ పెన్ పవర్:** చిత్తూరు జిల్లా కుప్పంలో హర్యానాకు చెందిన దొంగల ముఠా రెచ్చిపోయింది. కుప్పం మీదుగా సరిహద్దు దాటుతుండగా.. మంగళవారం అర్ధరాత్రి పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో కారులో వెళ్తున్న దొంగలు పోలీసులను తొక్కించబోయారు. పోలీసులు కాల్పులు జరిపి వారిని ఆపడానికి ప్రయత్నించారు. అనంతరం దొంగలు కారును వదిలి పారిపోగా.. పోలీసులు వారి కోసం గాలిస్తున్నరు. కుప్పం డీఎస్పీ రూరల్ సీఐ ఆధ్వర్యంలో పోలీసులు కృష్ణగిరి – పలమనేరు నేషనల్ హైవేపై తనిఖీలు చేపట్టారు. తంబిగానిపల్లె చెక్‌పోస్ట్ దగ్గర వాహనాలను తనిఖీ చేస్తుండగా.. రాత్రి 10.30 గంటలకు ఒక కర్ణాటక రిజిస్ట్రేషన్‌తో ఉన్న స్కార్పియో కారును ఆపారు.ఆ కారులో తనిఖీలు చేసేందుకు ఇద్దరు కానిస్టేబుళ్లు వెళ్లగా.. వెంటనే దొంగలు కారును వెనక్కి పోనిచ్చి వారిపైకి ఎక్కించే ప్రయత్నం చేశారు. కానిస్టేబుళ్లు అప్రమత్తమై వెంటనే పక్కకు తప్పుకోవడంతో ప్రమాదం తప్పింది. వెంటనే అప్రమత్తమైన సీఐ మల్లేష్ యాదవ్ కాల్పులు జరిపారు. తన సర్వీసు రివాల్వర్‌తో కారు డ్రైవర్ కాలుకు తగిలేలా కాల్చారు. కాల్పులు జరిపిన తర్వాత దొంగలు కారుతో సహా అక్కడి నుంచి పారిపోయారు. పోలీసులు వెంటనే టీమ్‌లుగా ఏర్పడి వారి కోసం గాలించారు. కారు ఆంధ్రప్రదేశ్ సరిహద్దు దాటకపోవడంతో కుప్పం పరిసర ప్రాంతాల్లో గాలింపు కొనసాగిస్తున్నారు. నిందితులు పరమసముద్రం చెరువు దగ్గర కారును వదిలి పారిపోయారన్నారు పోలీసులు.హత్యాయత్నం కింద దొంగలపై కేసు నమోదు చేశామన్నారు డీఎస్పీ పార్థసారథి. సరిహద్దు ప్రాంతాల్లో తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నామని.. ఈ క్రమంలోనే డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దించామన్నారు. ఒకవేళ ఎక్కడైనా అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు చెబుతున్న వివరాలను బట్టి కారులో ఐదుగురు ఉన్నారన్నారు. దొంగలు హర్యానాకు చెందిన ముఠాగా పోలీసులు అనుమానిస్తున్నారు. వీరు గతంలో చాలా రాష్ట్రాల్లో దొంగతనాలు చేశారంటున్నారు. పోలీసులు జరిపిన కాల్పుల్లో డ్రైవర్‌కు గాయాలయ్యాయంటున్నారు. నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మంత్రులకు సుతి మెత్తని క్లాస్

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశంలో చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రులు మాట్లాడే ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మంత్రుల మధ్య సమన్వయం కొరవడితే నవ్వుల పాలవుతామని, ఒకే అంశంపై మాట్లాడేటప్పుడు అందరూ ఒకే విధంగా మాట్లాడితే ప్రజల్లోకి సరైన పద్ధతిలో వెళుతుందని చంద్రబాబు అన్నారు. అంతే తప్ప ఎవరికి వారు ఒకే అంశంపై వేర్వేరు విధంగా మాట్లాడితే ప్రభుత్వంపై ప్రజలు వ్యతిరేకత పెంచుకునే అవకాశముందని చెప్పారు. అందుకే మాట్లాడే ముందు మంత్రులు సబ్జెక్ట్ పై అవగాహనకు వచ్చి మాట్లాడాలని, సమన్వయంతో వ్యవహరించాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవుతున్న సందర్భంగా మంత్రులందరూ చంద్రబాబుకు అభినందనలు తెలిపారుకొందరు మంత్రుల పనితీరును... అయితే మంత్రులు ఇంకా పనితీరును మెరుగుపర్చుకోవాల్సిన అవసరం ఉందని, కేవలం శాఖపరమైన విషయాలు మాత్రమే కాకుండా పార్టీ సంబంధిత విషయాలను గ్రౌండ్ లెవెల్లో ఏం జరుగుతుందన్నది ఎప్పటికప్పుడు తెలుసుకుని తమకు కేటాయించిన జిల్లాల్లో పరిస్థితులను తమకు తెలియజేయాలని కోరారు. అలాగే కార్యకర్తలకు న్యాయం జరిగేలా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని కూడా చంద్రబాబుఅన్నారు. ఈ ఏడాదిలో అనేక మంది కొత్తగా మంత్రి పదవులు చేపట్టారని, వచ్చేఏడాదికి పనితీరును మరింత మెరుగుపర్చుకోవాలని చంద్రబాబు సూచించారు. చాలా మంది మంత్రుల పనితీరు బాగుందని, అయితే కొందరు మాత్రం కొంత తమ వ్యవహారశైలితో పాటు పనితీరులో కూడా మార్పులు చేసుకోవాలని ఆయన అన్నారు... ప్రత్యర్థి పార్టీ నేతల అరెస్ట్ ల గురించి ఆలోచించవద్దని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని, తప్పు చేసి ఉంటే ఖచ్చితంగా అరెస్ట్ అవుతారని చంద్రబాబు తెలిపారు అది జగన్ అయినా మరొకరయినా ఒకటే న్యాయం ఉంటుందని అన్నారు. నిత్యం ప్రజల్లో మమేకమవుతూ ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, సోషల్ మీడియాలో పాటు పత్రికల్లో వచ్చే వార్తలకు కూడా మంత్రులు స్పందించాలని, లేకపోతే అందులో వచ్చే వార్తలు నిజమని ప్రజలు భావించే అవకాశముంటుందని, ఆ ఛాన్స్ ఎవరూ తీసుకోవద్దని అన్నారు. ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మంత్రులు ముందుండాలని కూడా చంద్రబాబు మంత్రులను ఆదేశించారు.



### ఏడాది పాలనపై బాగుందనే ఫీలింగ్

ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కావస్తుంది. ఈ ఏడాది పాలనలో చంద్రబాబు ప్రభుత్వంపై ప్రజలు ఏమనుకుంటున్నారన్న దానిపై చర్చ జరుగుతుంది. అయితే కూటమి ప్రభుత్వంపై పెద్దగా వ్యతిరేకత కనిపించడం లేదు. ఏడాది మాత్రమే కావడంతో ప్రజలు ఇంకా ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. అదే సమయంలో జగన్ ఐదేళ్ల పాలనతో బేరీజు వేసుకుని చూస్తే ఇటు పరవాలేదని చెప్పలేని పరిస్థితి. అటు బాగా లేదని అనలేని స్థితి ఉంది. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలని ప్రతి ఒక్కరూ కోరుకుంటారు. ప్రతి ఒక్కరి మనసులో అభివృద్ధి జరగాలని ఆశిస్తారు. అదే సమయంలో మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ధీటుగా ఉండాలని భావిస్తారు. అయితే ఏడాదిలో చంద్రబాబు ప్రభుత్వం ప్రజల అంచనాలు, ఆలోచనలు అందుకోలేకపోయిం దన్న కామెంట్స్ వినపడుతున్నాయి.. రోడ్లు బాగుండాలని కోరుకుంటారు. పరిశ్రమలు రావాలని అనుకుంటారు. పది మందికి ఉపాధి అవకాశాలు దక్కాలని ఆశిస్తారు. నిరుద్యోగ సమస్య లేకుండా తక్కువ ధరలకు నిత్యావసరాలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు సహజంగా కోరుకుంటారు. ఈ విషయాల్లో కూటమి ప్రభుత్వానికి మంచి మార్కులే పడతాయి. ఎందుకంటే వచ్చిన వెంటనే రహదారులను మరమ్మతులు చేశారు. పరిశ్రమలు కూడా ఒక్కొక్కటి వస్తున్నాయి. ఉపాధి అవకాశాలు మెరుగయితాయన్న భావన ప్రజల్లో ఉంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నుంచి సహకారం అందుతుండటంతో నిధులు సమకూరడంతో పాటు పరిశ్రమలు కూడా త్వరగానే వస్తాయని ప్రజలు భావిస్తున్నారు. అయితే మిగిలిన తొమ్మిది నెలల్లో జరిగిన అభివృద్ధిని బేరీజు వేసుకుంటే పరవాలేదని పించేలా ఉందని ప్రజలు అంటున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలపై మాతరం పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు పెదవి విరుస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛను నాలుగు వేల రూపాయలకు పెంచడం ఒకే. అదే సమయంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం అందచేస్తున్నారు. అంతకు మించి రైతులకు, మహిళలకు, విద్యార్థులకు సంబంధించిన పథకాలను గ్రౌండ్ చేయలేకపోవడంతో ఒకింత ఆ వర్గం ప్రజలు మాత్రం పెదవి విరుస్తున్నారు. జగన్ హయాంలో తమ బ్యాంకు అకౌంట్లో డబ్బులు ఉండేవని, కానీ కూటమి సర్కార్ ఏర్పాటయిన ఏడాదిలో అకౌంట్ లోకి పైసా పడకపోవడంపై ఒకింత అసంతృప్తి కనిపిస్తుంది. కానీ చంద్రబాబు మాత్రం గత ప్రభుత్వం పది లక్షల కోట్ల రూపాయలు అప్పులు చేసిందని, వరసగా అన్ని పథకాలను అమలు చేస్తామని, ఇచ్చిన హామీలతో క్యాలెండర్ విడుదల చేస్తామని చెప్పడం ఒకింత ఊరటనిచ్చే అంశమే. ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ పథకాన్ని అందచేయనున్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని కూడా అమలు చేస్తామని ప్రకటించారు. కానీ ఒకేసారి కాకుండా విడతల వారీగా జమ చేస్తామని చెప్పడం ఒకింత ప్రజల్లో అసహనంకలుగుతుంది. రెండు నుంచి మూడు వేలు వస్తే ఉపయోగం ఏంటని ప్రశ్నిస్తున్నారు. మరొకవైపు ఆగస్టు పదిహేనో తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలకు అందిస్తుండటంతో రానున్న కాలంలో ఈ ఒపీనియన్ లో మార్పు వచ్చే అవకాశముందన్న భావనలో టీడీపీ నేతలున్నారు.

# ఇమేజ్ పెరిగిందా...డ్యామేజ్ అయిందా

**హైదరాబాద్ పెన్ పవర్:** జనసేన అధినేతగా జనంలోకి వచ్చి అధికారాన్నిచేపట్టిన పవన్ కల్యాణ్ ఆంధ్రప్రదేశ్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఈరోజుకు గత ఏడాది ఎన్నికల ఫలితాలు వచ్చాయి. జనసేనకు హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేటు వచ్చింది. ఇరవై ఒక్క అసెంబ్లీ స్థానాల్లోనూ, రెండు పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ గెలిచారు. దాదాపు పదిహేడు శాతం ఓటు బ్యాంకును కూడా సొంతం చేసుకుంది. తర్వాత చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టారు. కీలకమైన గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖతో పాటు తనకు అత్యంత ఇష్టమైన అటవీ శాఖను అడిగి మరీ తీసుకున్నారు. తనతో పాటు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ కు కేబినెట్ లో అవకాశం కల్పించారు. తొలిసారి మంత్రి పదవి తీసుకోవడంతో కొన్ని రోజుల పాటు తనకు అప్పగించిన శాఖలపై పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి అధ్యయనం చేశారు. కేరళలో ఉన్న ఏపీకి చెందిన ఐఏఎస్ అధికారి కృష్ణతేజ్ ను తన టీంలోకి తెచ్చుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై ఫోకస్ పెట్టారు. గ్రామాల్లో రహదారులు, మంచినీటి సమస్యలను ప్రధానంగా తొలగించేందుకు ఒకింత పవన్ కల్యాణ్ చేసిన ప్రయత్నాలు ఫలించాయని చెప్పాలి. పంచాయతీలకు నిధులు విడుదల చేయించడంలో పవన్ కల్యాణ్ సక్సెస్ అయ్యారు. గిరిజన ప్రాంతాల్లో రహదారులను నిర్మించి అటవీ పుత్రులకు అండగా తాను ఉన్నానన్న భరోసాను పవన్ కల్యాణ్ ఇవ్వగలిగారు. ఇక ఏనుగుల దాడి నుంచి పంటలను రక్షించేందుకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను తెప్పించడంలో కీలకంగా వ్యవహరించారు.ఇక ఏడాది కూటమి ప్రభుత్వ పాలనలో పవన్ కల్యాణ్ కొన్ని నిర్ణయాల పట్ల మౌనంగా ఉండటం, ప్రభుత్వాన్ని ప్రశ్నించలేకపోవడం ఒకింత ఆయన ఇమేజ్ ను డ్యామేజీ చేస్తుందనే చెప్పాలి. పవన్ కల్యాణ్ గతంలో ఎన్నడూ అధికారంలో లేకపోవడం, తాను పవర్ లోకి వస్తే ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపై ప్రశ్నించే వారు ఎక్కువయ్యారు. ప్రశ్నించడానికే రాజకీయాల్లోకి వచ్చినట్లు తనకు తాను ప్రకటించుకున్న పవన్ కల్యాణ్ ప్రశ్నల గురించి మానేశారు. ఆయన ప్రభుత్వ నిర్ణయాలకు తలూపటమే ఇప్పుడు విమర్శలకు తావిస్తుంది. అమరావతి రాజధాని నిర్మాణానికి ఇస్తున్న ప్రాధాన్యత సమస్యల పరిష్కారానికి పాటుపడకపోవడంపై పవన్ మౌనాన్ని సోషల్ మీడియాలో చాలా మంది తప్పుపడుతున్నారు. . నిజానికి ప్రభుత్వంలో ఉండి బహిరంగంగా విమర్శించడానికి అవకాశం లేదు. అంతర్గత సమావేశాల్లోనే తనకున్న అభ్యంతరాలను తెలియజేయాల్సి ఉంటుంది. చంద్రబాబు కేబినెట్ లో ఉప ముఖ్యమంత్రిగా ఉండి బహిరంగంగా విమర్శలు చేస్తే అది ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తుంది. ఎవరైనా ఇలాగేనే చేస్తారు. కానీ పవన్ కల్యాణ్ అంతర్గత సమావేశాల్లోనూ తలూపి రావడం వల్లనే ఈ విమర్శలు ఎక్కువయ్యాయని అంటున్నారు. ఆయన గత ఎన్నికల సందర్భంగా మాట్లాడిన మాటలు, ఇచ్చిన హామీలను ట్రోల్ చేస్తూ వైసీపీ నేతలు పవన్ కల్యాణ్ వెంట పడుతున్నారు. మొత్తం మీద పవన్ కల్యాణ్ నిజాయితీగా ఉన్నప్పటికీ, తన శాఖల విషయంలో మంచి పురోగతి సాధించినప్పటికీ ప్రశ్నించడం మానేసి ప్రజల్లో చులకనయ్యారంటున్నారు.

# దారి మళ్లుతున్న రేషన్ బియ్యం

**హైదరాబాద్ పెన్ పవర్:**
రేషన్ సరకులు పక్కదారి పట్టకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే రేషన్ షాపుల్లోనే నేరుగా రేషన్ ఇస్తోంది. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ బియ్యం వద్దు అన్న వాళ్లకు నిత్యవసర సరకులు ఇచ్చేందుకు సిద్దమైంది. ఇలా చేయడం వల్ల బియ్యం పక్కదారి పట్టకుండా చూడొచ్చని భావిస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లో చాలా కాలం నుంచి రేషన్ బియ్యం పక్కదారి పడుతున్న విషయం తెలిసిందే. ఎన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నా చట్టాల్లోని లోపాలని వినియోగించుకొని కేటుగాళ్లు తప్పించుకుంటున్నారు. వాహనాల ద్వారా రేషన్ పంపిణీ చేయడం వల్ల ఇలాంటి దందా విపరీతంగా పెరిగిపోయిందని ప్రభుత్వం షాపుల ద్వారా పంపిణీ చేపట్టింది. కానీ ఇలా పంపిణీ చేపట్టిన తొలి రోజే భారీ సంఖ్య రేషన్ బియ్యాన్ని అధికారులు పట్టుకున్నారు. రేషన్ బియ్యం మాఫీ వెనుకాల ఉన్న వారి ఎత్తులు ఒక రకంగా ఉంటే... రేషన్ బియ్యం అవసరం లేని వాళ్లు వాటిని అమ్ముతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ మధ్య వివిధ ప్రాంతాల్లో తిరిగి ప్రజలతో మాట్లాడిన శాసనసభా కమిటీ కీలక సూచనలు చేసింది. ఆరోగ్యశ్రీ తోపాటు ఇతర ప్రభుత్వ పథకాల కోసం కొందరు రేషన్ కార్డు తీసుకుంటున్నారని తేలింది. అలాంటి వారికి రేషన్ అవసరం లేదని అందుకే వారు ఆ రేషన్ తీసుకొని అమ్మేయడమో లేదా రేషన్ డీలర్‌కు వదిలేయడంతో వాళ్లు అమ్ముకోవడం జరుగుతోందని పేర్కొన్నారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా అరికెట్టేందుకు కేవలం ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యశ్రీ కోసమే రేషన్ కార్డు తీసుకుంటున్న వారికి వేరే కార్డు ఇస్తే సరిపోతుందన్నారు. ఆరోగ్య శ్రీకు వేరుగా కార్డు ఇస్తే



వాళ్లకు రేషన్ కార్డు కట్ చేయవచ్చని తెలిపారు. ఫలితంగా రేషన్ పక్కదారి పట్టే సమస్యకు పరిష్కారం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. వారి సూచనలు పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం నేరుగా రేషన్ కార్డు కట్ చేస్తే వ్యతిరేకత వస్తుందని ప్రత్యామ్నాయ ఆలోచన చేస్తోంది. అలాంటి వారందరి నుంచి ముందే సమాచారం సేకరించి వారికి నిత్యవసర సరకులు ఇవ్వబోతున్నారు. బియ్యంం వద్దంటే వారికి కందిపప్పు, నూనెతోపాటు ఇతర సరకులు ఇస్తారు. దీని వల్ల ప్రభుత్వంపై భారం పడినప్పటికీ అక్రమాలకు అడ్డుకట్ట వేయొచ్చని అంటున్నారు. నలుగురు ఉండే కుటుంబంపై ప్రభుత్వం బియ్యం ఇచ్చేందుకు దాదాపు వెయ్యి రూపాయలు ఖర్చు పెడుతుంది. అదే ఖర్చు నిత్యవసరాలు ఇవ్వగలిగితే వారికి కూడా మేలు జరుగుతుందని అంచనా వేస్తోంది. ఈ మేరకు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు అభిప్రాయసేకరణ చేసిన తర్వాత ఇంప్లిమెంట్ చేయనున్నారు. భవిష్యత్‌లో సన్నబియ్యం కూడా ఇవ్వాలనే ఆలోచన ప్రభుత్వంలో ఉన్నట్టుంది. అప్పుడు మాఫియా మరింత రెచ్చిపోతుందని ఇప్పటి నుంచే దాన్ని కట్టడి చేయాలనే ఆలోచన ఈ నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇక్కడ రేషన్ బియ్యాన్ని బ్లాక్‌లో కొంటున్న వాళ్లంతా వాటిని పాలిష్ చేసి విదేశాలకు ఎగుమతి చేసుకున్నారు.

## ఆర్సీబీ విజయోత్సవాలు అంత హడావుడిగా ఎందుకు నిర్వహించారు?: మదన్‌లాల



**హైదరాబాద్ పెన్ పవర్:** చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ విజయోత్సవాల సందర్భంగా తొక్కిసలాట జరిగి 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో సరైన ప్రణాళిక లేకుండా అంత హడావుడిగా ఈ కార్యక్రమం నిర్వహించాల్సిన అవసరం ఏమొచ్చిందని భారత మాజీ క్రికెటర్ మదన్‌లాల్ ప్రశ్నించాడు. ఇంటర్నెట్ డెస్క్: ఐపీఎల్ 18వ సీజన్లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజేతగా నిలిచింది. ఇదే వారికి తొలి టైటిల్. ఈ నేపథ్యంలో బుధవారం బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ యాజమాన్యం ఆధ్వర్యంలో విజయోత్సవాలు నిర్వహించారు. అయితే మైదానం వెలుపల తొక్కిసలాట చోటుచేసుకుని 11 మంది మృతి చెందారు. పలువురు గాయాలపాలయ్యారు. ఈ దుర్ఘటనపై 1983 వరల్డ్ కప్ గెలిచిన నాటి భారతజట్టులో (%ఋఘుఎ ×అఇఋ%) సభ్యుడైన మదన్‌లాల్ స్పందించాడు. విజయోత్సవ ఏర్పాట్లు అస్తవ్యస్తంగా ఉన్నాయంటూ ఆర్సీబీని తప్పు బట్టాడు. అంత హడావుడిగా ఈ కార్యక్రమాన్ని ఎందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించాడు. 'మీరు గత రాత్రి అహ్మదాబాద్‌లో సంబరాలు చేసుకున్నారు. మరుసటి రోజే బెంగళూరులో గ్రాండ్ ఈవెంట్‌ను నిర్వహించడానికి ఇంత తొందరపాటు ఎందుకు? సరైన ప్రణాళిక లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించడం వల్ల అనవసరంగా పదకొండు మంది తమ ప్రాణాలు కోల్పోయారు' అని మదన్ లాల్ ఆవేదన వ్యక్తం చేశాడు. చిన్నస్వామి స్టేడియంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడంతో తమ అభిమాన క్రికెటర్లను చూడటానికి లక్షల సంఖ్యలో అభిమానులు తరలివచ్చారు. కానీ స్టేడియం సామర్థ్యం కేవలం 35 వేలు. దీంతో మైదానం వెలుపల తొక్కిసలాట చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 11 మంది మృతి చెందగా, దాదాపు 50 మంది గాయాలపాలయ్యారు. ఈ విషయం తెలియడంతో నిర్వాహకులు వేడుకను 20 నిమిషాలకు కుదించి, ముగించారు.

ఇది ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమం కాదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివరణ ఇచ్చారు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ విజయోత్సవం జరిగిందని తెలిపారు. బెంగళూరు జట్టు కాబట్టి తాము కార్యక్రమంలో పాల్గొన్నామని ఆయన విలేకరులతో అన్నారు.

# ఇద్దరూ ఇద్దరే..




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్‌లో అత్యంత గొప్ప కెప్టెన్‌గా పేరున్న మహేంద్రసింగ్ కొన్నేళ్ల ముందే పగ్గాలు వదిలేశాడు. ఈ సీజన్‌కు తాత్కాలికంగా సారథ్య బాధ్యతలు నిర్వర్తించినా తనదైన ముద్ర వేయలేకపోయాడు. రోహిత్ శర్మ గత సీజన్లోనే కెప్టెన్సీకి దూరమయ్యాడు. కోహ్లి తనకు తానుగా మూడేళ్ల ముందే పగ్గాలు వదిలేశాడు. దిగ్గజ స్థాయి ఆటగాళ్లు ఒక్కొకరుగా కెప్టెన్సీకి దూరమైన ఐపీఎల్‌లో ప్రస్తుతం యువ సారథులదే హవా. ముఖ్యంగా ఈ సీజన్లో ఇద్దరు కుర్ర కెప్టెన్లు అందరి దృష్టినీ తమ వైపు తిప్పుకొన్నారు. ఇప్పటికే సారథిగా తానేంటో రుజువు చేసుకున్న ఓ కెప్టెన్, ఈసారి మరింత రాటుదేలితే.. మరో కెప్టెన్ అరంగేట్రంలోనే అదరగొట్టేశాడు. ఆ ఇద్దరే శ్రేయస్ అయ్యర్, రజత్ పాటీదార్.ఐపీఎల్ ఆరంభమవుతుంటే.. టైటిల్ గెలిచే జట్టేది, ప్లేఆఫ్స్ చేరే జట్లేవి అన్న అంచనాలు మొదలవుతాయి. కప్పు గెలవడం సంగతి అటుంచితే.. చాలా ఏళ్లుగా ప్లేఆఫ్స్ చేరగల జట్టుగానూ ఎవ్వరూ పరిగణించని టీమ్ ఏదైనా ఉందీ అంటే.. అది పంజాబే! 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఆ జట్టు ఒక్కసారే ఫైనల్ ఆడింది. ఓసారి సెమీస్ చేరింది. దశాబ్ద కాలంగా అసలు ప్లేఆఫ్స్ ముఖమే చూడలేదు. అలాంటి జట్టు ఈసారి లీగ్ దశను అగ్రస్థానంతో ముగించింది. సూపర్ ఫామ్‌లో ఉన్న ముంబయిని ఓడించి ఫైనల్లోనూ అడుగుపెట్టింది. తుది పోరులోనూ స్ఫూర్తిదాయక ప్రదర్శనతో టైటిల్‌కు అత్యంత చేరువగా వచ్చింది. కానీ స్వల్ప తేడాతో కప్పును కోల్పోయింది. పంజాబ్ ఇంత గొప్ప ప్రదర్శన చేయడంలో శ్రేయస్ అయ్యర్ పాత్ర అత్యంత కీలకం. పంజాబ్ కప్పు గెలవకపోయినా.. శ్రేయస్ సారథ్యంలో ఒక ఛాంపియన్ జట్టులాగే ఎదిగిందన్నది స్పష్టం. ఎన్నో ఏళ్ల నుంచి జట్టులో మార్పులు చేర్పులు చేస్తున్నా పెద్దగా ప్రభావం చూపలేకపోయిన పంజాబ్.. శ్రేయస్‌కు బాధ్యతలు అప్పగించడంతో ఊహించని స్థాయికి చేరుకుంది. ఈ సీజన్‌కు ముందు పంజాబ్ జట్టును చూస్తే ఓ మోస్తరుగా అనిపించిందంతే. శ్రేయస్ అయ్యర్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మార్కస్ స్టాయినిస్, చాహల్, అర్ష్‌దీప్ సింగ్‌లను మినహాయిస్తే పేరున్న అంతర్జాతీయ స్టార్లు కనిపించలేదు. వీరిలోనూ మ్యాక్సీ, చాహల్ ఫామ్ అంత గొప్పగా లేదు. స్టాయినిస్ ఒకట్రెండు మ్యాచ్‌ల్లో మినహా మెరిసింది లేదు. అయినా పంజాబ్ నిలకడగా విజయాలు సాధించింది. బ్యాటింగ్‌లో తాను ముందుండి నడిపిస్తూ.. ఇంకా అంతర్జాతీయ క్రికెట్ ఆడని ప్రభ్‌సిమ్రన్, ప్రియాంశ్ ఆర్య, శశాంక్ సింగ్, నేహల్ వధేరా, విజయ్ కుమార్ వైశాఖ్, హర్‌ప్రీత్ బ్రార్ లాంటి కుర్రాళ్లను సమర్థంగా ఉపయోగించుకుంటూ శ్రేయస్ జట్టును తిరుగులేని స్థితిలో నిలబెట్టాడు. ఈ సీజన్లో పంజాబ్ భారీ స్కోర్లు చేసి గెలవడమే కాదు.. ప్రత్యర్థి జట్లను స్వల్ప స్కోర్లకు కట్టడి చేసింది. కోల్‌కతాతో మ్యాచ్‌లో 111 పరుగులకే ఆలౌటైనా సరే.. ప్రత్యర్థిని 95 పరుగులకే కుప్పకూల్చి విజయం సాధించింది. ఇక్కడే శ్రేయస్ కెప్టెన్సీ పనితనం అర్థమవుతుంది. శ్రేయస్ మీద వేలంలో పంజాబ్ రూ.26.75 కోట్లు పెట్టినపుడు అంత ధరా అనుకున్నారంతా! కానీ ఆ రేటుకు మించిన ప్రదర్శనతో పంజాబ్ రాత మార్చేశాడు. దిల్లీకి కెప్టెన్ అయిన తొలి సీజన్లోనే ప్లేఆఫ్స్‌కు చేర్చడమే కాదు.. ఇంకో ఏడాది ఫైనల్‌కూ తీసుకెళ్లిన ఘనత శ్రేయస్ సొంతం. ఇక పదేళ్ల విరామం తర్వాత నిరుడు కోల్‌కతాకు కప్పు సాధించి పెట్టిందీ శ్రేయసే. అయినా ఆ రెండు జట్లలో అతడికి సరైన గౌరవం దక్కలేదు. ఆ జట్లను ఉత్తమ స్థితికి తీసుకెళ్లాక అతను బయటికి రావాల్సి వచ్చింది. దీంతో పంజాబ్ పగ్గాలందుకున్నాక తనేంటో చూపించాలన్న కసి అతడిలో స్పష్టంగా కనిపించింది. ఈ ఐపీఎల్‌లో కెప్టెన్‌గా శ్రేయస్ నైపుణ్యాలు చూశాక అతణ్ని భవిష్యత్ భారత కెప్టెన్‌గా అభివర్ణిస్తున్నారు. రోహిత్ తర్వాత వన్డే పగ్గాలు తనకే దక్కాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అంతేకాక శ్రేయస్‌కు టెస్టు, టీ20 జట్లలోనూ చోటివ్వాలనే డిమాండ్లూ ఊపందుకున్నాయి. మూడేళ్ల ముందు వేలంలో అమ్ముడవని ఆటగాడు.. ఇప్పుడు ఓ జట్టుకు కెప్టెన్ అయి, తొలి సీజన్లోనే కప్పు సాధించిపెట్టడం అంటే సామాన్యమైన విషయం కాదు. ఈ అరుదైన ఘనతే సాధించాడు రజత్ పాటీదార్. అతను ఇంకేదైనా జట్టును విజేతగా నిలిపితే మరీ విశేషంగా అనిపించేది కాదేమో. కానీ తొలి టైటిల్ కోసం 18 ఏళ్లుగా నిరీక్షిస్తున్న బెంగళూరుకు టైటిల్ అందించడంతో దేశవ్యాప్తంగా అతడి పేరు మార్మోగిపోతోంది. కోహ్లి పదేళ్లకు పైగా శ్రమించినా సాధ్యం కానిది.. కుంబ్లే, ద్రవిడ్, డుప్లెసిస్ లాంటి మేటి ఆటగాళ్లు ప్రయత్నించి విఫలమైంది.. రజత్ కెప్టెన్సీ అందుకున్న తొలి ఏడాదే సాధించాడు. మూడేళ్ల ముందు రజత్ పరిస్థితి చూస్తే.. అతను ఇప్పుడిలా ఛాంపియన్ కెప్టెన్ అవుతాడనే ఊహ కూడా ఎవరికీ వచ్చి ఉండదు. 2022 వేలంలో అతను అమ్ముడవనే లేదు. అంతకుముందు సీజన్లో రజత్.. ఆర్సీబీకి ఆడాడు. తర్వాతి సీజన్‌కు అతణ్ని అట్టిపెట్టుకుంటామన్న ఫ్రాంఛైజీ.. వేలంలో కూడా కొనుక్కోలేదు. వేరే ఆటగాడు గాయపడితే ప్రత్యామ్నాయం కింద అతణ్ని ఎంచుకుంది. అయితే ఆ సమయంలో ఆ జట్టులోకి వెళ్లొద్దని అనుకున్నాడట పాటీదార్. కానీ తర్వాత మనసు మార్చుకున్నాడు. సీజన్ మధ్యలో వచ్చి మెరుపు సెంచరీ బాదడంతో ఆర్సీబీ అతడి విలువను గుర్తించింది. తర్వాతి సీజన్లో గాయం వల్ల ఆడలేకపోయినా.. గత ఏడాది అతణ్ని అట్టిపెట్టుకుంది. ఈసారి ఏకంగా కెప్టెన్‌ను చేసింది. రజత్‌ను కెప్టెన్‌గా ప్రకటించినపుడు ఆర్సీబీ అభిమానుల్లో అసంతృప్తి వ్యక్తమైంది. తనకా స్థాయి లేదన్నట్లు మాట్లాడారు. రజత్‌లో కూడా రెండేళ్ల ముందు కెప్టెన్సీ చేయగలన్న నమ్మకమే లేదట. దీని గురించి మధ్యప్రదేశ్ కోచ్ చంద్రకాంత్ పండిట్ ఒక సందర్భంలో చెప్పాడు. "రెండేళ్ల క్రితం మధ్యప్రదేశ్ సారథ్యం తీసుకోవాల్సిందిగా పాటీదార్‌ని కోరాను. కానీ అప్పుడు అతడు చాలా బెరుకుగా కనిపించాడు. పొదుపుగా మాట్లాడుతూ ఎక్కువగా ఎవరితోనూ కలవని కెప్టెన్సీ చేయగల సత్తా తనకుందని అనుకొని ఉండదు. గతేడాది తానే స్వయంగా వచ్చి సారథ్యం చేస్తా అని చెప్పాడు. ముస్తాక్ అలీ టోర్నీలో జట్టును ఫైనల్ చేర్చాడు" అని పండిట్ తెలిపాడు. ఆ అనుభవంతోనే పాటీదార్.. ఆర్సీబీని నడిపించగలనన్న నమ్మకం వచ్చి ఉండొచ్చు. కోట్లమంది అనుసరించే, భారీ అంచనాలుండే జట్టుకు సారథ్యం వహించే బాధ్యతను తీసుకోవడమే పెద్ద సవాల్. ఆ సవాలును స్వీకరించి జట్టు రాతను మార్చేశాడు పాటీదార్. అంచనాల ఒత్తిడి వల్లో ఏమో కోహ్లి సహా గత కెప్టెన్లందరూ తీవ్ర ఒత్తిడికి గురయ్యేవారు.

## మేఘా శుక్లా: ది ఎరా ఆఫ్ ఆషికీ లైవ్స్ ఆన్



## సుశాంత్ ఈసారి గట్టి ప్లానింగ్ తోనే..!



అక్కినేని ఫ్యామిలీ హీరో సుశాంత్ 2021 లో ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమా చేశాడు. ఆ తర్వాత గ్యాప్ తీసుకున్నాడు. అల వైకుంఠపురములో, భోళా శంకర్, రావణాసుర సినిమాల్లో నటించినా పెద్దగా ఉపయోగం లేకుండా పోయింది. అందుకే ఆఫ్టర్ షార్ట్ గ్యాప్ మళ్లీ తన సోలో సినిమాతోనే రాబోతున్నాడు సుశాంత్. ఈసారి యాక్షన్ ఎంటర్టైనర్ గా రాబోతున్నాడని తెలుస్తుంది. సుశాంత్ 10వ సినిమా అప్డేట్ అతని బర్త్ డే మార్చి 18న వచ్చింది. ఈ సినిమాను పృధ్విరాజ్ చిట్టేటి డైరెక్ట్ చేస్తున్నాడు. సంజీవని క్రియేషన్స్ బ్యానర్ లో వరుణ్ కుమార్, రాజ్ కుమార్ కలిసి ఈ మూవీ నిర్మిస్తున్నారు. మిస్టరీ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ లో సుశాంత్ 10వ సినిమా ఉంటుందని తెలుస్తుంది. సుశాంత్ ఈ ప్రాజెక్ట్ విషయంలో చాలా గట్టి ప్లానింగ్ లోనే ఉన్నాడని తెలుస్తుంది. ఫస్ట్ లుక్ తోనే సుశాంత్ అదరగొట్టాడు. హీరోగా కాస్త గ్యాప్ ఇచ్చి స్టార్ సినిమాల్లో వెయిట్ ఉన్న పాత్రలు వేస్తూ వచ్చాడు. ఐతే అవేవి సుశాంత్ కి సంతృప్తిని ఇవ్వలేదు. ఆడియన్స్ కూడా సుశాంత్ అలా సైడ్ రోల్స్ చేయడం ఇబ్బందికరంగా ఫీల్ అయ్యారు. అందుకే ఈసారి పర్ఫెక్ట్ ప్లానింగ్ తో అదిరిపోయే కథతో వస్తున్నాడని తెలుస్తుంది. సుశాంత్ స్క్రిప్ట్ దశలోనే సినిమా గురించి చాలా ఎగ్జైట్ అవుతున్నాడని తెలుస్తుంది. అందుకే మార్కెట్ పెద్దగా లేకపోయినా ఈసారి బాక్సాఫీస్ దగ్గర తన సత్తా చాటాలని చూస్తున్నాడు. అక్కినేని హీరోల్లో సుశాంత్ కూడా తన ప్రయత్నాలు తను చేస్తున్నాడు. అప్పట్లో హీరోగా వరుస సినిమాలు చేసిన సుశాంత్ కాస్త గ్యాప్ ఇచ్చాడు. ఐతే సినిమాలు చేస్తుంటేనే ఏదో ఒక మంచి కథ పడి సక్సెస్ వస్తుంది. అందుకే సుశాంత్ కూడా అదే పంథా కొనసాగించాలని చూస్తున్నాడు. సుశాంత్ 10వ సినిమా ఎలా ఉంటుంది. అసలు ఎలాంటి సినిమాతో వస్తున్నాడు అన్నది ఆ ప్రాజెక్ట్ నుంచి ఏదైనా టీజర్ వస్తే తెలుస్తుంది. యువ దర్శకుడిగా పృథ్వీరాజ్ ఈసారి సుశాంత్ కి సూపర్ హిట్ ఇచ్చి తీరుతా అనే కాన్ఫిడెంట్ గా ఉన్నాడట. మరి ఈ కాంబో ప్రేక్షకులను ఎంతమేరకు మెప్పిస్తుందో చూడాలి. సుశాంత్ కూడా మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కి వరుస సినిమాలు చేయాలని ఉత్సాహపడుతున్నారు.

## ప్రియాంక KD తన స్వంత రన్‌వేపై రాకింగ్ చేస్తోంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com